RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:60 | ఎడిటర్. బి. వెంకన్న | బుధవారం,జూన్18,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్

- మా ఫోన్ ట్యాప్ జరిగిందనే అనుమానం
- కెసిఆర్, కెటిఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్, జూన్ 17 తెలంగాణ పత్రిక : గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసిందన్నారు. 'కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు.. రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవసీ అనేది మా ప్రాథమిక హక్కు.

మిగతా 2వ పేజిలో..

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

- నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జూన్ 17 తెలంగాణ పత్రిక: గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం

మిగతా 2వ పేజిలో..

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

హైదరాబాద్,జూన్ 17 తెలంగాణ పత్రిక : పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి

## జూబ్లీహిల్స్‌కు ఇప్పుడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూన్ 17 తెలంగాణ పత్రిక : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇప్పట్లో నోటిఫికేషన్ ఉండకపోవచ్చని, రెండు, మూడు

మిగతా 2వ పేజిలో..

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



మెదక్,జూన్ 17 : బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం

మిగతా 2వ పేజిలో..

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు



హైదరాబాద్, జూన్ 17 తెలంగాణ పత్రిక : ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ

మిగతా 2వ పేజిలో..

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

- పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు
- ఉచిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు
- డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం
- సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి, జూన్ 17 తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి

మిగతా 2వ పేజిలో..

## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**

ఖమ్మం,జూన్ 17 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 2వ పేజిలో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతి పరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు



హైదరాబాద్, జూన్ 17 తెలంగాణ పత్రిక : ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా భేటీ**

హైదరాబాద్,జూన్ 17 : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా

మిగతా 2వ పేజిలో..

## స్థానిక ఎన్నికలపై ఫీవర్

**పలకరింపులతో హల్‌చల్**



నిజామాబాద్,జూన్17 తెలంగాణ పత్రిక : బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక

మిగతా 2వ పేజిలో..

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

మొదటిపేజీ తరువాయి.. కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

మొదటిపేజీ తరువాయి.. ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

## జూబ్లీహిల్స్‌కు ఇప్పడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

మొదటిపేజీ తరువాయి.. రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే వచ్చిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పుడే ఉండకపోవచ్చని తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు అసెంబ్లీ తమకు గెజిట్ పంపించిందని గుర్తుచేశారు. ఆ గెజిట్ తాము యథాతథంగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో డిసెంబర్ వరకు కొత్త ఎమ్మెల్యే ఎన్నిక జరగాలని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చాలా సంస్కరణలను తీసుకువస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్స్, ఈఆర్‌ఓలతో ఇంటరాక్ట్ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. వీరికి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. పోలింగ్ స్టేషన్‌లలో మినిమం ఓటర్ల సంఖ్యను 1200కు కుదించిందని గుర్తుచేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆంక్షలను 200 మీటర్ల నుంచి కిలో మీటర్ వరకు పెంచిందని వెల్లడించారు సీఈఓ సుదర్శన్ రెడ్డి. పోలింగ్ కేంద్రానికి కిలోమీటర్ వరకు పార్టీలు ప్రచారం చేయడానికి వీలు లేదని సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్నారు. పోలింగ్ సెంటర్స్ వద్ద ఇక నుంచి మొబైల్ ఫోన్స్ కోసం డిపాజిట్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈనెల(జూన్) 26, 27 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ఃఒం, ఃఒక్షలకు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇస్తోందని చెప్పారు. నేషనల్ లెవెల్ లీగల్ కాన్ఫరెన్స్ కోసం ముగ్గురు న్యాయవాదులకు శిక్షణ ఇస్తోందని అన్నారు. రూరల్‌లో 87శాతం, అర్బన్‌లో 67శాతం ఓటర్, ఆధార్ కార్డ్ లింక్ జరిగిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి.. కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

# గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్

మొదటిపేజీ తరువాయి.. దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. నక్సలైట్లకు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి' 'ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో (ఖఠనీని। ఃుజూతినిణ అజీబ।) సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే పక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్.. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించి.. ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా.. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా.. మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయటపడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు.

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి.. వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి.. నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రిబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

మొదటిపేజీ తరువాయి.. ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

మొదటిపేజీ తరువాయి.. ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో
మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు.

## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

మొదటిపేజీ తరువాయి.. మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

## స్థానిక ఎన్నికలపై ఫీవర్

మొదటిపేజీ తరువాయి..ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తుశుద్ది చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ..



**మల్లాపూర్ జూన్ 17 2025 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలంలోని రత్నపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ గొండ రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు ఈసపల్లి రాఘవులు, సరికేల మహిపాల్, సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## గుడిబండలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు.



**కోదాడ : జూన్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి ).**

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుడిబండ గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ రవణమ్మ లక్ష్మయ్య, చింత సత్యమారెడ్డి, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, కుక్కడప్పు సైదులు హసన్ అలీ, చింత శ్రీకాంత్ రెడ్డి, పులి రాజారావు, సోమపంగు శీను, మాసిబోయిన రాములు,పులి తిరుపతి బాబు, ఖమ్మం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీలో సీటు సాధించడం గర్వకారణం

**-తహశీల్దార్ రమేష్ గౌడ్, ఎస్సై రాజు**

**-ఐఐటీ సాధించిన విద్యార్థి శ్రీకర్ కి ఘన సన్మానం**



**మల్లాపూర్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)**

ధర్వడ ఐఐటీలో మండల విద్యార్థి శ్రీకర్ సీట్ సాధించడం అభినందనీయమని తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎస్సై రాజు అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లో వారు వేర్వేరుగా ఐఐటీ సీట్ సాధించిన విద్యార్థి శ్రీకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన గంగిశెట్టి శ్రీకాంత్-శ్రావణి ల కుమారుడు, కేరళ హై స్కూల్ పూర్వ విద్యార్థి గంగిశెట్టి శ్రీకర్ ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ లో ఐఐటీ దార్వడ్ లో సీటు సాధించడం హర్షణీయమని కొనియాడారు. శ్రీకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ ప్రిన్సిపాల్ సీబీ అనిల్ సింగ్, శ్రీకర్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణి



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,17)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఏఏపిఎస్ చేర్మెన్ నాయిని అం జలి,ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు నోట్ పుస్తకాలను,నాయిని అంజలి, చేతుల మీదుగా విద్యార్థులకు ఈ రోజు పంపిణి చేయడం జరిగింది విద్యార్థులకు మంచిగా చదుకోవాలని సూచించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను వస ˇతులను వినియోగించుకొని పిల్లలు ప్రభుత్వ బడులలో చదుకోవాలని ప్రధానోపాధ్యాయులు జి గురుదేవ్, తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి రాజశేఖర్,విఓఏ లహరి, పాల్గొన్నారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాట



**అడవిదేవులపల్లి/ జూన్ 17/ తెలంగాణ పత్రిక:**

అడవి దేవులపల్లి మండలం లో ఉల్సాయిపాలెం అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో బాగంగా సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాటు చేయడం జరిగింది . అడవి దేవులపల్లి -3 వ సెంటర్ లో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సి.హెచ్ నాగరాణి మాట్లాడుతూ 3నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని బడిబాట కార్యక్రమం లో భాగంగా గృహ సందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలియజేయడం జరిగింది పిల్లలకు LKG, UKG ఆటపాటల ద్వారా విద్యా నేర్పించి , పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీలకు,బాలింతలకు ఇస్తారని తల్లులకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో తల్లులు,పిల్లలు అంగన్వాడీ టీచర్లు శోభ, రమాదేవి, మణెమ్మ పాల్గొన్నారు.

## తొలి ఒడి అమ్మ బడి-మలి బడి అంగన్వాడీ

**అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం**



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,17)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ నిర్మల,హాజరై అంగన్వాడి బడిబాట కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. అంగన్వాడి కేంద్రం నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను ప్రతి తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడిలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారుల జీవితానికి పూలబాట అవుతుందని అంగన్వాడి టీచర్ బొమ్మన పద్మ, తెలిపారు.మంగళవారం కోదురుపాక గ్రామంలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రం టీచర్ బి. పద్మ ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి అంగన్వాడి కేంద్రాలలో రెండు సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడి ఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని చెప్పడం జరిగింది . అనంతరం అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ చిన్నారులకు మానసిక, శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన విద్యా సమహిక అక్షర అభ్యాసాలు,పాలు గుడ్డు ఒక పూట సంపూర్ణ ఆహారం తమ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నమని తెలిపారు. తల్లితండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అంగన్వాడీ బడిబాట కార్యక్రమం ద్వారా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు అంగన్వాడి టీచర్ బి. పద్మ ,ఈ చంద్రకళ, అంగన్వాడి హెల్పర్స్ విజయ,యశోద, తల్లులు, పిల్లలు,పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి కీ సన్మానం





**పినపాక,, జూన్ 17 (తెలంగాణ పత్రిక)**

హైదరాబాద్ లో జరిగిన అండర్ 14 స్విమ్మింగ్ పోటీలో మణుగూరు కు చెందిన పాలది వివేక్ S/O అప్పారావు కు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ విజయ భాస్కర్ రెడ్డి, మరియు మైత్రి హెూండా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం నెల రోజులలో కోచ్ లు పాండురంగరావు,సందీప్ ఆధ్వర్యంలో మెడల్స్ సాధించటం మణుగూరు కు చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సామా శ్రీనివాస రెడ్డి, రావుల పల్లి రామ్మూర్తి, వడ్డాణం రమేష్, ఆలేటి అశోక్ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి,రమేష్, కోటేశ్వరి, క్రాంతి షోరూం సిబ్బంది పాల్గొన్నారు

## రాజన్న దేవాలయం నుండి బ్రిడ్జి వరకు మూడో రోజు కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులు





**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**

**వేములవాడ, జూన్,17, తెలంగాణ పత్రిక.**

తెలంగాణలోని దక్షణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు వెడల్పు పనులు గత మూడు రోజుల నుండి ప్రారంభించారు. నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించి పనులు ముమ్మారంగా కొనసాగుతున్నాయి.వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న విస్తరణ పనులు.రాజన్న ఆలయ పరిసరాలలో కొనసాగుతున్న 144 సెక్షన్.ఇప్పటికే 100 మందికి పైగా పరిహారం చెక్కులు తీసుకున్న బాధితులు.విద్యుత్ సరఫరా నిలిపివేసి నిర్మాణాలు తొలగిస్తున్న సిబ్బంది. భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ అధికారులు.

## వేములవాడలో శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం





**వేములవాడ, జూన్,17, తెలంగాణ పత్రిక.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో : 13-06-2025 శుక్రవారం నుండి తేది:17-06-2025 మంగళవారం వరకు లోకకళ్యాణార్థం అధ్యయనోత్సవాలు నిర్వహించారు ఈరోజు మంగళవారం 17-06-2025 న ఉదయంగం. 11.55నిలకు శ్రీరుక్మిణీసత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారి కళ్యాణోత్సవము "భక్తోత్సవము ఆలయ అర్చక స్వాములుప్రధాన అర్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ ( స్థాన చారి ఇంచార్జ్), ప్రధాన అర్చకుడు సురేష్,గణేష్ శర్మ ,శివశర్మ, మరిగంటి గిరి,లు వైభవంగా నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి -సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.రాత్రిగం. 8.30ని. లనుండి ఏకాంత సేవతో ఉత్సవ సమాప్తి జరిగింది. ఈకార్యక్రమంలో కన్యాదా తలుగా రాచకొండ భాను, క్రాంతి దంపతులు వ్యవరించారు, ఆలయ ఈఓ రాధభాయ్ ,పర్యవేక్షకులు వుడెపు రాజు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ



**అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు.**

**వేములవాడ, జూన్,17, తెలంగాణ పత్రిక.**

శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి డబ్బు చప్పట్ల మధ్య ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి అనంతరం కోరిన కోరికలు తీర్చమని అమ్మవారిని వేడుకున్నారు.భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు క్యూలైన్లో అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..

**ఉమ్మడి మెదక్ జిల్లా దళిత సంఘాల అధ్యక్షులు తలారి దేవరాజ్.**



**( తెలంగాణ పత్రిక రేగోడు 1 7)**

రేగోడు కస్తూర్బా గాంధీ మాడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉమ్మడి మెదక్ జిల్లా దళిత సంఘాల అధ్యక్షుడు తలారి దేవరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేగోడు లోని మాడల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు బోధించే టీచర్స్ ఔట్సోర్సింగ్ కింద పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారు. వీరు టెట్ కూడా పాస్ కానీ వారే ఉన్నారనే ఆయన అన్నారు. టెట్ పాసైన నిరుద్యోగులకు డెమో క్లాస్ తీసుకొని సెలక్షన్ చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల డిఈవోకు కలెక్టరు కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 17:**

విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చందంపేట మండలం చిత్రీయాల్ గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఎం ఈ ఓ చందర్ తో మాట్లాడుతూ యూనిఫామ్ ,బుక్కులు పంపిణీ చేశారా? లేదా అని అడిగారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చాక్లెట్లు పంపిణీ చేసి బాగా చదువుకోవాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు . చందం పేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ,వైద్య సిబ్బందితో మాట్లాడుతూ మండలంలో మాతా, శిశు మరణాల వివరాలను ,మహిళల్లో రక్తహీనత, వైద్య చికిత్సలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు .దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,మండల ప్రత్యేకాధికారి,జిల్లా మైన్స్ సహాయ సంచాలకులు జాకబ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి డి టి డి ఓ చత్రు నాయక్, ఎంఈఓ చందర్, తహసిల్దార్ శ్రీధర్ బాబు, ఎంపీడీవో లక్ష్మి ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## తొలి ఒడి అమ్మ బడి అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం



**గొల్లపల్లి జూన్ 17 తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి మండలంలోని రెండు సెక్టార్లలో మంగళవారం లక్ష్మీపూర్ ఇబ్రహీం నగర్ నంది పల్లె అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జానకి జ్యోతి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్వాడికి పంపియాలని అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారని మరియు ఎల్కేజీ యూకేజీ బుక్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయులు, పూర్ణ చందర్, రమేష్, సూపర్వైజర్ జ్యోతి జానకి,అంగన్వాడి టీచర్ సరోజన, రజత స్వప్న, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# భవిత కళాశాల విద్యార్థులకు భవిష్యత్తులో బంగారు బాట

**కరస్పాండెంట్ బాలరాజు**



**సదాశివపేట, జూన్ 17, ( తెలంగాణ పత్రిక)**
భవితలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కారం స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు భవిత యాజమాన్యం అధ్యాపకుల తరపున సాధారంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా సోమవారం వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ప్రథమ సంవత్సర విద్యార్థులను బహుమతులు అందజేశారు ఎంపీసీ వరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు పట్టణ మొదటి ర్యాంక్ 466/470 బైపీసీలు జువేరియా అఫ్రిన్ పట్టణ మొదటి ర్యాంక్ 432/440 సీఈసీలు బి వర్ష 488/500 రాష్ట్రస్థాయి ఆరో ర్యాంక్ పట్టణ రెండో ర్యాంక్ అంతకాకుండా 30 మంది విద్యార్థులకు 400కు పైగా మార్కులు సాధించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ భవిత పై నమ్మకంతో కళాశాలలో ప్రవేశం పొందేలా చేసిన భవిత ప్రథమ సంవత్సరం పోషక మహాశయులకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఇంటర్నెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు.

# మఠంపల్లి, చౌటపల్లి గ్రామాల అభివృద్ధి కి మైహోం చేయూత



**మఠంపల్లి, జూన్ 17(తెలంగాణ పత్రిక)**
మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మఠంపల్లి మండలం మఠంపల్లి గ్రామము మరియు చౌటపల్లి గ్రామానికి సంబంధించిన చెక్కులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి, సంస్థ జనరల్ మేనేజర్ మునగాల రామ్మోహన్ రావు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు హైదరాబాద్ లో తన నివాసం లో అందజేశారు. చౌటపల్లి గ్రామ అభివృద్ధికి 10 లక్షలు, చౌటపల్లి ప్రాథమిక పాఠశాల విద్యా వాలంటీర్ల వేతనం కోసం 1,20,000, చౌటపల్లి లో నిర్మించిన రామాలయం అభివృద్ధి కోసం ఐదు లక్షలు,మఠంపల్లి గ్రామ అభివృద్ధికి 10 లక్షల రూపాయలు, మఠంపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 6 లక్షల రూపాయలు, శుభవార్త దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఒక లక్ష రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పరిశ్రమలు మరియు పరిసర గ్రామ ప్రజల పరస్పర సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు, అలాగే మై హోమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చేపడుతున్నటువంటి సిఎస్ఆర్ కార్యక్రమములను ఆయన అభినందించి భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమములు చేపట్టి పరిసర గ్రామల అభివృద్ధి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థ యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మై హోమ్ సామజిక కార్యక్రమము లలో ఎప్పుడు ముందు వుంటుంది అని, యాజమాన్యం మరియు గ్రామ ప్రజల సహకారం తో భవిష్యత్తు లో సామాజిక కార్యక్రమములకు ప్రణాళిక చేస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా అయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, విజయ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆదూరి కిషోర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సింగారపు సైదులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**




**కరీంనగర్ టౌన్, జూన్ 17(తెలంగాణ పత్రిక)**
కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు మంగళవారం నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, గత శనివారం నాడు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు అధికారులతో సమన్వయం చేసి 3478 కేసులను పరిష్కరించినందుకు గాను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించారు. ఏదైనా కోర్టు లో పెండింగ్ కేసులను పరిష్కరించుటకు పోలీసు అధికారుల సమన్వయ లోపం ఉన్నట్లయితే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇదే విధంగా సహకరించుకుని కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారిని కోరారు. రానున్న అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో భాగస్వామ్యులు కావాలని, పోలీసు అధికారులకు గల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీ లు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీ లు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు,మహిళలు రక్తహీనతను నిరోధించేందుకు ఐరన్ మాత్రలు వాడాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- ప్రభుత్వ గిరిజన పాఠశాలను ఆకస్మిక తనిఖీ**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 17:**
రక్తహీనత వల్ల మహిళలు వివిధ రకాల జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. నల్గొండ జిల్లాలోని దేవరకొండ ,నేరేడుగొమ్ము,చందంపేట ,తదితర గిరిజన ప్రాంతాలలో అవగాహన లోపం, మేనరిక వివాహాలు, మూఢనమ్మకాల వల్ల అసాధారణ పిల్లలు జన్మిస్తున్నారని,అలాగే జన్యు లోపం, సరైన చికిత్స తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల పిల్లల్లో అసాధారణ లోపాలు,సరైన ఎదుగుదల లేకపోవడం, వంటి అనారోగ్య సమస్యలు తాము గుర్తించడం జరిగిందని అన్నారు. అందువల్ల పెళ్లైన మహిళలు గర్భం దాల్చే ముందే తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని ,అలాగే యుక్తవయస్సు బాలికల తో సహా రక్తహీనతను నిరోధించేందుకు ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని కోరారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, నేరేడుగొమ్ము మండలం ,చెంచు కాలనీని సందర్శించారు.ముందుగా చెంచు కాలనీలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .పాఠశాలలో ఉన్న విద్యార్థులు, సౌకర్యాలు, యూనిఫామ్,బుక్కుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు ఏం కావాలో మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి రాత సామర్థ్యాలను తెలుసుకొన్నారు. సరైన విధంగా రాసిన వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ,ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు నిరంతరం నడవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మూయకూడదని, అవసరమైతే ఉపనియామకం పై ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. కాగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల పెచ్చులూడిపోయే దశలో ఉందని, వంటగది లేదని, మరో టీచర్ కావాలని గ్రామస్తులు కోరగా, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని, కనీసం 40 మంది ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా చెంచు కాలనీ మహిళలతో మాట్లాడుతూ ప్రసవాలకు ఎక్కడకు వెళుతున్నారని అడిగారు.ఈ ప్రాంతంలో శిశుమరణాలు ఎన్ని జరిగాయని డాక్టర్ చందూలాల్ ను అడిగి తెలుసుకున్నారు. అసాధారణ పిల్లలు జన్మించకుండా ఉండాలంటే మేనరిక వివాహాలు చేసుకోవద్దని, మూఢనమ్మకాలు పాటించ వద్దని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని,మహిళలు తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని ,రక్తహీనత ద్వారా వచ్చే వ్యాధుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చెంచు కాలనీకి 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు 30 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలని చెప్పారు. అదేవిధంగా కాలనీకి మంజూరైన అంగన్వాడి భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు.దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,డిటీడీవో చత్రు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, తహసిల్దార్ ఉమాదేవి ,ఎంపీడీవో నీలిమ, ఎంఈఓ రఘు ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ట్రాఫిక్ నియమాలు, ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన: ట్రాఫిక్ ఏసీపీ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 17)**
ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చిన్న వయస్సులోనే నేర్పించడం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ మరియు బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు. అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన అనంతరం నగరంలోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో యువత నడుస్తున్నప్పుడు లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ.. తరచుగా పరధ్యానంలో ఉంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. హెల్మెట్లు %ఽ% సీట్ బెల్టుల వంటి భద్రతా సామగ్రి వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు,ఎస్సై రవి,రాము తదితరులు పాల్గొన్నారు.




# కొమురం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ జీవో 49 రద్దు చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రాంబాబు**






కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని దాదాపుగా 4 లక్షల ఎకరాల అటవీ భూములను కొమరం భీమ్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 49 ఏర్పాటు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని రెబ్బెన మండల బిజెపి అధ్యక్షుడు రాంబాబు అన్నారు భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు ఆధ్వర్యంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని దాదాపుగా 4 లక్షల ఎకరాల అటవీ భూములను కొమరం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రకటిస్తూ జీవో నెంబర్ 49ను ఏర్పాటు చేసి గిరిజనులపై పేదప్రజల జీవితాలపై ఉక్కు పాదం మోపుతూ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న గ్రామాలకు రహదారి సౌకర్యం, విద్యుత్, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ తదితరుల భవనాల నిర్మాణం, మంచినీటి బోరు బావులు, పోడు వ్యవసాయం,తదితర అంశాలపై ప్రజలపైన తీవ్రంగా ప్రభావితం చూపే ఈ జీవో నెంబర్ 49 ను కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా తీసు వచ్చిందని, ఇట్టి G.Oను వెంటనే ఉపసంహరించుకోవాలని రెబ్బెన మండల తహసీల్దార్ సూర్య ప్రకాష్ కి మేమోరాండం ఇచ్చారు కొమురం భీమ్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ GO నెంబర్ 49 ను కాల్చివేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో బిజెపి రెబ్బె నా బీజేవైఎం కొమరం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి సతీష్ మండల కార్యదర్శి సచిన్ జైశ్వాల్, మండల కోశాధికారి మండల మధుకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మహేందర్ గౌడ్, మండల నాయకులు ముంజల వెంకన్న గౌడ్, చౌదరి సాయి తదితరులు పాల్గొన్నారు...

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ఛాంపియన్స్ కి శిక్షణ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 17**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 10 సబ్ సెంటర్స్ నుండి 20 మంది టీబి చాంపియన్స్ కి శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమం లో డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతు సిరిసిల్ల జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించడం కోసం తీసుకోవాల్సిన చర్యలు దానికిగాను ప్రభుత్వం చేపడుతున్నటువంటి చర్యలు వివరించడం జరిగింది. టిబి ఛాంపియన్స్ అనగా క్రితం టీబి వ్యాధికి గురై మందులు వాడి వ్యాధి నుండి కోలుకొని నయమైన వారిని టీబి చాంపియన్స్ గా పిలవబడతారు. ఈ టీబి చాంపియన్స్ కి నేడు టీబీ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధి నిర్ధారణకు తీసుకోవాల్సిన పరీక్షలు మరియు ట్రీట్మెంట్ గురించి వివరంగా వివరించి చెప్పడం జరిగింది. ఈ శిక్షణ అనంతరం వారి వారి సబ్ సెంటర్ పరిధిలో జరిగేటటువంటి గ్రామసభలు, మహిళా సంఘాల మీటింగ్ స్కూళ్లలో వారి వారి గ్రామాలలో జరిగేటటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు ఎక్కడైతే ఎక్కువమంది జమవుతారో ఆ ప్రదేశాలలో వారు టిబి వ్యాధి పట్ల అక్కడ ప్రజలకు వివరించి చెప్పడంతో పాటు వారి సొంత అనుభవం కూడా ప్రజలకు వివరించి ప్రజలలో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించి టిబి ఇన్ఫెక్షనలు టీబి వల్ల మరణాలను తగ్గించడం కోసం వారి వంతు సహకారం అందించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి సిహెచ్ ఓ రమేష్, జిల్లా లీడ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ , రిసోర్స్ ఆఫీసర్ వాసవా చారి,ఎస్ టి ఎస్ మహిపాల్ తోపాటు పీహెచ్ సి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



ఊరుకొండ జూన్ 17 (తెలంగాణ పత్రిక)
నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో మంగళవారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పర్యటించి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 236 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్‌లను అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.ఊరుకొండ మండలానికి ఇప్పటివరకు 15 కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల పనులకు నిధులు కేటాయించామని గుర్తు చేశారు.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఊరుకొండ మండలానికి ఇంటిగ్రేటెడ్ భవనం మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లి, జూన్ 17(తెలంగాణ పత్రిక)
కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ వారి నివాసంలో కలిసి సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బచలకూరి బాబు, మఠంపల్లి కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి, సక్రు నాయక్, వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గంగసాని ఎల్లారెడ్డి,కొండేటి రాంరెడ్డి పాల్గొన్నారు.

# స్కూల్, కళాశాల బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ టెస్ట్ లు..

**మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్ల పై చట్ట రిత్య కఠిన చర్యలు..**


**విధ్యాసంస్థల యాజమాన్యాలు డ్రైవర్లకు డ్రంక్ అండ్ టెస్ట్ చేసిన తరువాతనే విధులలోనికి అనుమతించాలి..**

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 17
ఈ రోజు తేదీబీ 17.06.2025, మంగళవారం నాడు ఉదయం పటాన్ చెర్వు పరిధిలో స్కూల్స్, కళాశాలలకు వెల్లుతున్న బస్ డ్రైవర్లకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి స్కూల్, కళాశాల యాజమాన్యాలు తమ బస్సు డ్రైవర్లను విధులలోనికి అనుమతించే ముందు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసిన తరువాతనే విధులలోనికి అనుమతించాలని అన్నారు. ఎవరైనా పోలీసుల చెక్కింగ్ లో పట్టుబడినట్లైతే డ్రైవర్ తో పాటు విధ్యాసంస్థల యాజమాన్యాలపై చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# ప్రమాద భీమా చెక్కులు పంపిణి చేసిన మట్టా దయానంద్,



వేంసూరు, జూన్ 17 (తెలంగాణ పత్రిక)
వేంసూరు మేజర్ గ్రామ పంచాయతీలో వేంసూరు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి లోన్ భీమా, ప్రమాద భీమా 23 సంఘాల 23 మంది సభ్యులు రూ. 22,59,345/- లక్షల విలువగల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు ఆర్డీవో, వేంసూరు ఎంపిడివో, తహశీల్దార్, ఏపిఎమ్, డ్వాక్రా మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విలీనానికి మల్కాజ్గిరి ఎంపీఈటల రోడ్ మ్యాప్..

**- రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం వ్యూహాత్మక ఎత్తుగడ..**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 17 తెలంగాణ పత్రిక :
ఏ పార్టీలో ఉన్నా నేను విలువలతో కూడిన రాజకీయనాయకునిగా కొనసాగుతున్న సంగతి మరోసారి చెబుతున్నాయి..బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అనూహ్యంగా బీఆర్ఎస్ పాట పాడుతున్నారు.కేసీఆర్ కు మద్దతుగా మాట్లాడుతున్నారు.ఆయన బీఆర్ఎస్ పార్టీని పొగుడుతూ కాళేశ్వరం కమిషన్ విషయంలో కేసీఆర్ కు అండగా ఉంటూ మీడియా ప్రకటనలు చేస్తున్నారు. ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.కమిషన్ ముందు ఇచ్చిన వాంగ్మూలం కూడా హైలెట్ అయింది. ఇప్పుడు ఆయన బీఆర్ఎస్ నాయకుడిగానే కనిపిస్తున్నారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ పడుతూ ఇలాంటి రాజకీయం ఎందుకు చేస్తున్నారన్నది ప్రజల్లోహాట్ టాపిక్ గా మారుతోంది..

**అధ్యక్ష పదవి కోసం వ్యూహాత్మక ఎత్తుగడ..**

ఈటల రాజేందర్ చాలా వ్యూహాత్మకంగానే బీఆర్ఎస్, కేసీఆర్ అనుకూల కామెంట్లు చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీని బీఆర్ఎస్‌లో విలీనం చేసే ప్రక్రియ సాఫీగా సాగాలంటే దాన్ని అంగీకరించే నాయకుడు ఉండాలి.బండి సంజయ్ బీఆర్ఎస్ నీడను సహించేలా లేరు. ఇతరులు కూడా బీఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకిస్తారు.కానీ తాను మాత్రం బీఆర్ఎస్ విలీనాన్ని స్వాగతిస్తానన్న సంకేతాలను హైకమాండ్ కు ఈటల పంపుతున్నారు.సాఫ్ట్ గా విలీనం పూర్తవు తుందన్న భరోసాను ఆయన ఇస్తున్నట్లుగా రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు..

**బీఆర్ఎస్‌ను పొగడాల్సిన అవసరమే లేదు**

ఈటల రాజేందర్ సీనియర్ నాయకుడు ఎలాంటి రాజకీయాలు చేయాలో ఆయనకు తెలుసు.భారత రాష్ట్ర సమితిలో ఎంత ఘోరమైన పరిస్థితుల మధ్య తాను బయటకు రావాల్సి వచ్చిందో ఆయనకు తెలుసు. జాతీయ పార్టీలో ఇప్పుడు ఆయన పలుకుబడి ఉన్న నేత. కేసీఆర్ కన్నా బెటర్ పొజిషన్ లో ఉన్నారు. ఇప్పుడు మళ్లీ తనను గెంటేసిన పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం లేదు.వెళ్లరు కూడా చాలా మంది కాళేశ్వరం వాంగ్మూలం తర్వాత ఈటల బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తారని ప్రచారం చేస్తున్నారు.కానీ బీఆర్ఎస్ పార్టీనే బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని ఊహించలేకపోతున్నారు.

**హైకమాండ్ ఆలోచనను బట్టే**

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారా లేదా అన్నది ఇంకా స్పష్టత లేదు.కానీ గతంలో చర్చలు జరిగాయని నిర్ణయం తీసుకున్నారని కవిత చెబుతున్నారు.అది ఎప్పుడైనా జరగవచ్చన్న ఉద్దేశంతోనే కవిత సొంత కుంపటి పెటుకుంటున్నారు.కానీ ఇంకా బీజేపీ హైకమాండ్ నుంచి ఎలాంటి స్పందన లేదు. వారు వ్యూహాత్మకంగా ఉంటారు. సమయం చూసి నిర్ణయం తీసుకుంటారు.బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలనే ప్లాన్ ఉంటే ఈటల రాజేందర్ నే అధ్యక్షుడిగా నియమిస్తారని అనుకోవచ్చు.అలాంటి పరిస్థితుల్ని రాజేందర్ వ్యూహాత్మకంగా తెచ్చుకుంటున్నారు..

# వర్షం వస్తే గుడిసెలో నీరు కారేవి - ఇందిరమ్మ రాజ్యంలో సొంతింటి కల సహకారం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 17:
ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఇంటి నిర్మాణ దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందంపేట మండలం, కోర్ర తండా లో ఇందిరమ్మ ఇళ్ల నిరాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.కొర్ర మౌనిక అనే లబ్ధిదారు ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకుంటున్నది లేదని పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇటుక, స్టీల్ ఎక్కడి నుండి తీసుకు వస్తున్నారని అడిగారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని అడగగా దేవరకొండ నుండి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని తెస్తున్నామని,ఇంటి నిర్మాణంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని మౌనిక జిల్లా కలెక్టర్ కు బదులిచ్చారు. బేస్మెంట్ బిల్లు వచ్చిందా? అని అడుగగా ,లక్ష రూపాయలు తన అకౌంట్ లో జమయ్యాయి అని మౌనిక తెలిపారు. కాగా ఇంటి నిర్మాణం లేంటల్ స్థాయికి వచ్చినందున రెండో విడత బిల్లును వెంటనే మంజూరు చేయాలని ఆమె పక్కనే ఉన్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలను ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో అప్ లోడ్ చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లను ఆదేశించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభం చేసుకోవడం ఒక ఎత్తైతే, ఇంటి నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుకుంటే విడతల వారిగా ప్రభుత్వం బిల్లులను వెంటనే విడుదల చేస్తుందని,నిర్మాణం పూర్తయిన ఇండ్ల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు అప్ లో అప్లోడ్ చేస్తే బిల్లుల చెల్లింపు సైతం అంతే వేగంగా జరుగుతుంది అని చెప్పారు.గతంలో ఎక్కడ ఉండేవారని? జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా, ఇంతకు ముందు గుడిసె ఉండేదని, ఆ గుడిసె ను తొలగించి దాని స్థానంలో ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుంటున్నామని, తాము కూలిపని చేసుకుంటున్నామని, తమకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చి చాలా సహాయం చేసిందని,తమలాంటి వారికి ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందని వర్షాలకు అనేక ఇబ్బందులు పడ్డామని,రేకుల గుడిసెలో వర్షం వస్తే కారేదని ,ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు వచ్చినందుకు సంతోషంగా ఉన్నట్లు మౌనిక తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇతర అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.



# భవిత కళాశాల విద్యార్థులకు భవిష్యత్తులో బంగారు బాట.

**కరస్పాండెంట్ బాలరాజు.**

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 17
భవితలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కారం స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు భవిత యాజమాన్యం అధ్యాపకుల తరపున సాధారంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా సోమవారం వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ప్రథమ సంవత్సర విద్యార్థులను బహుమతులు అందజేశారు ఎంపీసీ వరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు పట్టణ మొదటి ర్యాంక్ 466/470 బైపీసీలు జువేరియా ఆఫ్రిన్ పట్టణ మొదటి ర్యాంక్ 432/440 సీఈసీలు బి వర్ష 488/500 రాష్ట్రస్థాయి ఆరో ర్యాంక్ పట్టణ రెండో ర్యాంక్ అంతేకాకుండా 30 మంది విద్యార్థులకు 400కు పైగా మార్కులు సాధించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ భవిత పై నమ్మకంతో కళాశాలలో ప్రవేశం పొందేలా చేసిన భవిత ప్రథమ సంవత్సరం పోషక మహాశయులకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఇంటర్నెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు.




# ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మ దిన వేడుకలు .

**భవిష్యత్తు లో ఎమ్మెల్యే పద్మావతి ఉన్నత పదవులు చేపట్టాలి. మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు -**

కోదాడ : జూన్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుజ్ఞ, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# రైతులఅందరికీ రైతు భరోసా వెంటనే చెల్లించాలి

**కౌలు రైతులకు భూమి లేని వారికి ఎ ఇచ్చిన హామీ ప్రకారం.**

**యాసంగి వర్షాకాలం తో కలిపి 12 వేల రూపాయలు చెల్లించాలి.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**



హుజురాబాద్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా మరియు కౌలు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పంటకు చెల్లించాల్సిన 6000 రూపాయలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందకుంట లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రైతులతో పాటు , కౌలు రైతులకు, భూమి లేని కూలీలకు, తక్షణం రైతు భరోసా కింద యాసంగి వర్షాకాలం సీజన్ కు కలిపి 12000 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయాలని రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదు ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. అందులో కౌలు రైతులకు వ్యవసాయ కూలీల ఊసే లేదు అని అన్నారు. 2025' 26 ఈ సంవత్సర వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని లేనియెడల రైతు సంఘాలు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలను, కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన అమ్మ చారిటబుల్ ట్రస్టు....

**పాలకుర్తి,జూన్ 17(తెలంగాణ పత్రిక):**
పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన గుండవేని రంజిత్ కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి అమ్మచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, కూరగాయలు నిత్యావసరాలు అందజేయడం జరిగింది. తాళ్ళపల్లి సాయి మానస్ జన్మదిన సందర్భంగా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్టు ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్,కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్టు ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్ పెండ్లి భాస్కర్,మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**మఠంపల్లి, జూన్ 17(తెలంగాణ పత్రిక)**
మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శ్రీ స్వామి వారికి మంగళవారం నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు , పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు కిరణ్ కుమార్ సరిత దంపతులు, కమలాకర్ శిరీష దంపతులు, ఎం ధనలక్ష్మి అనంతల సతీష్ దంపతులు పాల్గొన్నారు.



# డిసెంబర్ నాటికి జడ్పీ పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

**జెడ్పీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి , ప్రతినిధి జూన్ 16 ( తెలంగాణ పత్రిక )**
డిసెంబర్ నాటికి రామగుండంలోని జెడ్పీ పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షరామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్టిపిసి సి.ఎస్.ఆర్ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్టిపిసీ సీఎస్ఆర్ నిధుల కింద అదనపు తరగతి తరగతి గదులు మంజూరు చేయడం జరిగిందని, 7 హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు ప్రారంభించామని అన్నారు. డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలని, తరగతి గదిలో నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పకడ్బందీగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ డీఈ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరండి ప్రిన్సిపాల్




**డాక్టర్ కే. వేంకయ్య పిలుపు**

**మల్లాపూర్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)**
మల్లాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున "దోస్త్" ద్వారా డిగ్రీ అడ్మిషన్ల కోసం ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్లాపూర్ బస్టాండ్ ప్రాంతం మరియు వీవీ రావుపేట ప్రధాన రోడ్డు తదితర ప్రాంతాలలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలంటూ ప్రిన్సిపాల్ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మల్లాపూర్ మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం తదితర మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి, ఉత్తీర్ణులైన విద్యార్థులు విధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని, అప్పుడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మనుగడ ఉంటుందన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు లేకపోతే రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మూత పడే ప్రమాదముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే అర్హత గల సహాయ ఆచార్యులు , ఉపన్యాసకులు ఉంటారని, క్రీడా మైదానాలు,గ్రంథాలయాలు,కంప్యూటర్ వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే ఉంటాయని, అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులు విధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరాలని ఆయన పిలుపునిచ్చారు.మట్టిలోనే మాణిక్యాలు ఉంటాయని గుర్తు చేస్తూ,మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఫీజులు ఉండవని పేర్కొంటూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు విధిగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేం కయ్య పిలుపునిచ్చారు.అదే విధంగా కళాశాలలో ఉన్న బోధనా సిబ్బందిని మూడు గ్రూపులుగా విభజించడం జరిగిందని,అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అన్నారు. కళాశాల బోధనా మరియు బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి వల్లనే అడ్మిషన్ల ప్రక్రియ కళాశాలలో వేగంగా జరుగుతోందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.మంగళవారం నిర్వహించిన అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ ,కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్ లతో పాటు అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య, రికార్డ్ అసిస్టెంట్ వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు రాస్తారోకో చేసిన కోరపల్లి గ్రామస్తులు.






**హుజురాబాద్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)**
కోరపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమ భూ కబ్జాల విషయంపై బోయిని సమ్మయ్య అనే వ్యక్తి చేస్తున్న భూకబ్జాల విషయంలో తను ఒక గుంట మీద కూడా మోకపై లేకున్నా నేడు సుమారు 20 నుండి 30 ఎకరాల మధ్యలో భూమిని తన పేరు మీద తన కుటుంబ సభ్యుల పేర్లు మీద తన అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చెప్పించుకోవడం జరిగిందని,ఇందులో అసలు విషయం ఏమిటంటే గత ఎన్ని సంవత్సరాల క్రితం వచ్చినటువంటి సాదా బైనమా ఆర్ ఓ ఆర్ చట్టం కింద ఏదైతే పట్టాలు చేపించారో అదే క్రమంలో అప్పుడున్న అధికారులతో కుమ్మక్కై కేవలం 13బి తయారుచేసుకొని సుమారు 22 నుండి30 ఎకరాల మధ్యలో భూమిని చాలా విలువైన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ముఖ్యంగా ఇందులో అంబేద్కర్ ఆట స్థలం ఒక ఎకరం, చర్చి ప్రార్థన మందిరం మరియు ఇతర విలువైన భూములు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి చట్టంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లపై భూబాధితులు పోరాడి అలిసిపోయారు. వారికి ఏం దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ లో భూభారత్ అనే కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది.ఈ సందర్భంగా కోరపల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలకు సంబంధించిన ఎవరైతే ఉన్నారో వారు, చర్చి ప్రార్థన మందిరం అయినటువంటి భూమిని కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయంపై మంగళవారం రోజున కోరపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి భూభారత్ సదస్సులో బాధితులు అందరూ కలిసి తమ తమ సమస్యల మీద జమ్మికుంట మండల తహసిల్దార్ కి దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు సంపత్ , ఈశ్వర్, పుల్లూరు పోచయ్య, ఐలయ్య , అనిల్ , ప్రభాకర్, భాస్కర్ ,గిరవెన శ్రీనివాస్, కొమురయ్య,తిరుపతమ్మ ,కవిత ,లక్ష్మి పూలమ్మ ,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఈఓ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల అక్షరాభ్యాసం



**పాలకుర్తి,జూన్17(తెలంగాణ పత్రిక):**
ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు ఇందిర అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రత్యేక విద్య బోధిస్తూ వారికి ప్రత్యేకమైన వస్తువులతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. దివ్యాంగులు అన్ని రంగాలలో సాధారణ వ్యక్తులతో పోటీపడి ముందుంటున్నారని తెలిపారు. దివ్యాంగులకు మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలలో చేర్చి సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యా బుద్ధులు నేర్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. వారికి ప్రతి నెల 550 రూపాయల అలవెన్స్ వస్తుందని తెలిపారు. పూర్తిగా లేవలేకుండా నడవలేని విద్యార్థులను ఇంటి వద్ద హోమ్ బేస్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుందని, పాలకుర్తి భవిత సెంటర్లో ప్రతి గురువారము శారీరకవైకల్యం గల విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని 18 సంవత్సరాల లోపు ఉన్న దివ్యాంగులకు ఉచితంగా విద్య నేర్పి, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫార్మ్ అందిస్తామని తెలిపారు. భవిత సెంటర్ కి వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ తో పాటు తల్లి దండ్రులకు ఒకరికి ఎస్కార్ట్ అలవెన్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రాజశేఖర్, విజయేందర్, తాడూర్ రమేష్,ఎం ఆర్ సి సిబ్బంది అరుణ, కిషన్, సరేష్ ,సాంబయ్య, మల్లేష్, వీరస్వామి, మల్లికాంబ దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో పవర్ ఫుల్ నేతగా మట్టా దయానంద్



**కల్లూరు జూన్ 17 (తెలంగాణ పత్రిక)**
ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావుడు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక పేజీ ని పొందుపరిచిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, పేరుకు తగ్గట్టే పవర్ ఫుల్ నాయకులు. ఒకప్పుడు ఛాలెంజ్ చేసి రాష్ట్ర రాజకీయాలను ఒక ఊపు ఊపిన నాయకులను సైతం లెక్కచేయకుండా ఆయన వేసిన పద్మవ్యూహాలలో చిక్కుకొని విలవిలలాడిపోతున్న ప్రత్యర్థి పార్టీ నాయకులే కాదు, ఆ నాయకుల్ని నమ్ముకున్న వాళ్లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకులు సైతం డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ను ఎందుకు వదులుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకొని సిగ్గుతో తల దించుకునే రాజకీయ చతురత డాక్టర్ మట్టా దయానంద్ కుమార్ సొంతం. రాష్ట్రంలో పవర్ సెంటర్ గా పవర్ ఫుల్ నేతగా, ఆయన వేస్తున్న వ్యూహాలు ప్రజలతో ఆయన వ్యవహరిస్తున్న తీరు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం ఆయన తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు నియోజవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైనం వస్తున్న ఫలితాలు. ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న అంచల అంచల ప్రేమ అభిమానాలు వారు చేస్తున్న త్యాగం ప్రజల్లో మరింత విశ్వాసాన్ని కలిగిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రశాంతంగా సుభిక్షంగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ దిగ్గజం సామాన్య జనంతో కలిసి అడుగులు వేయడం ప్రతి వ్యక్తిని తమ సొంత మనిషిగా ఆప్యాయతలు అనురాగాలు తో పలకరించడం కల్మషం లేని దయ చూపించడం వల్లనే జననేతగా జనం గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారు. రాష్ట్రంలో ఏ అధికారితోనైనా మాట్లాడి నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తున్న ఆయన పట్టుదల కార్య దక్షిత రాష్ట్ర ప్రజలకు రోల్డ్ మోడల్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయటం ఆయన సతీమణి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి అభివృద్ధి సంక్షేమం ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు సలహాలు సూచనలు చేస్తూ రాజకీయ ప్రత్యర్థులను సైతం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుతో చెక్ పెట్టారు,రాష్ట్ర రాజకీయాలను తన వైపు తిప్పుకొనే విశ్వసనీయతకు మరో పేరుగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ యువతకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారు,

# జీళ్ళ చెరువు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 616 లో గల 30 కుంటల ప్రభుత్వ భూమిని, కబ్జా అయిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి**






**(తెలంగాణ పత్రిక )జూన్17 ఖమ్మం జిల్లా**
కూసుమంచి, జూన్ 17: మండల పరిధిలోని జీళ్ళ చెరువు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 616 లో గల 30 కుంటల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేశారని దాని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో ఇదే భూమిపై గ్రామస్తులు ఫిర్యాదు చేయగా అప్పట్లో కబ్జాలు చేసిన వారిని తొలగించిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో తిరిగి కబ్జాదారులు ఆ భూమిపై కన్నేసి కబ్జా చేస్తున్నారన్నారు. గతంలో పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుంట భూమి 5నుండి 6 లక్షల రూపాయల ధర పలుకుతుంది. ప్రస్తుతం ఆ భూమి విషయంలో గతంలో ఫిర్యాదు చేసిన వారు ఆక్రమించిన వారు ఒక అవగాహనకు వచ్చి తిరిగి ఆ భూమిని తమ సొంతం చేసుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన ఒక 10 నుండి 15 మంది కుమ్మక్కై ఆ భూమిని ఎలాగైనా తమ సొంతం చేసుకోవాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక )**
మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టెందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామన్నారు.బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలన్నారు.ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలన్నారు.జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలకు భరోసా లాంటిది. డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు



మామడ మండల్ ప్రతినిధి జూన్ 17( తెలంగాణ పత్రిక)

మామడ మండలంలోని 20 మంది లబ్ధిదారులకు తన క్యాంప్ ఆఫీసులో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటదని చెప్పాడు. తెలంగాణ లో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా రైతులకు రైతు భరోసా నిన్న రాత్రి నుండే పెట్టుబడి సహాయం ఇవ్వడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, మరో రెండు రోజులల్లో నిర్మల్ అసెంబ్లీ అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయలతో లబ్ధిదారుడికి పట్టపత్రంఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది అనేక సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని, త్వరలోనే స్థానిక ఎన్నికలు రావడం జరుగుతుంది కావున నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స ల్కం శేఖర్, మంగులింగన్న, నర్సారెడ్డి, లింగారెడ్డి, గంగారెడ్డి, రఫీ, బాపయ్య సంతోష్, జైసింగ్. రామారావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి పోటీలు నిర్వహించను న్నారు.

**ఎంఈఓ సైదానాయక్**



సూర్యాపేట జిల్లా బ్యూరో, జూన్ 17 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలోని హకీంపేట్, కరీంన గర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 2025-26 ఏడాదికి గానూ నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థులకు NSP క్యాంపు ఉన్నత పాఠ శాల, హుజుర్ నగర్ లో19/6/2025 ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓ సైదానాయక్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపి కైన విద్యార్థులకు జూన్ 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించను న్నారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు జులై 1 నుంచి 5 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలా బాద్ లోని పాఠశాలలో బాలురు, బాలికలకు చెరో 20 సీట్లు ఉంటాయని తెలి పారు. విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6 X 10 మీటర్ల షటిల్ రన్, మెడి కల్ బాల్ త్రో, వర్టి కల్ జంప్, ఎత్తు, బరువు ఫిజికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే విద్యా ర్థులు 01-09-2016 నుంచి 30-8-2017 మధ్య జన్మిం చడంతో పాటు 8 నుంచి 9 ఏండ్ల వయస్సు ఉండాలన్నారు. విద్యార్థులు ఆన్ లైన్లో tgss.telangan.gov.in లో తమ వివరా లను నమోదు చేసుకోవాలన్నారు.ఈ ఆవకా శాన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మందమర్రిలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధన పైన అవగాహన కలిగి ఉండాలి.**

**మందమరి ఎస్ఐ రాజశేఖర్**



మందమరి టౌన్ జూన్ 17 (తెలంగాణ పత్రిక):

ప్రతి ఒక్కరికీ ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఈరోజు ఉద్ఘాటించారు. మందమర్రి పోలీసులు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవ గాహన కల్పించారు.అదేవిధంగా, హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత మామిడి పండ్లను పంపిణీ చేయించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఎస్ఐ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు



మందమర్రి టౌన్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)

చెన్నూరు నియోజకవర్గం మందమర్రి పట్టణ లోని 4th వార్డ్ డబల్ బెడ్ రూమ్ వీధుల్లో తెలంగాణ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట్ స్వామి ఆదేశాల మేరకు సాయంత్రం వేళ సరియైన వీధి దీపాల వెల్తురు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలను చూసి వారికి వారి ఇబ్బందులకు మందమర్రి పట్టణం మున్సిపాలిటీ వారి సహకారంతో ఎల్ఈడి లైట్లు దగ్గర ఉండి వేయించి వారి ఇబ్బందులకు వెలుగు చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫోర్త్ వార్డు యువ నాయకులు ఓరగంటి సురేందర్, 7th వార్డు ఇన్చార్జి ఎండి పాషా భాయ్, కొలిపాక సదానందం, తుమ్మరపు సామెల్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు - మాజీ ఎంపీ నామ

**బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి ఫలితమే నూతన నవోదయ విద్యాలయాలు మంజూరు - మాజీ ఎంపీ నామ**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 17) హైదరాబాద్/ఖమ్మం:

తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని, ఈ ఏడాది జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారన్నారు. వీటితో రాష్ట్రంలో జవహర్ నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కి చేరిందని తెలిపారు. తెలంగాణ నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు కావాలని పార్లమెంటు వేదికగా మాట్లాడటమే కాకుండా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ విషయంలో కేంద్రానికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి 21 నవోదయలు అవసరమన్నా, కేవలం 7 మాత్రమే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు దోహద పడతాయన్నారు. గ్రామీణ యువతకు సువర్ణ అవకాశం లాంటి ఈ పాఠశాలలు వారికి నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తాయని నామ అన్నారు. ఈ విద్యా సంస్థలు కేవలం విద్యను అందించడంలోనే



కాదు, గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి వేసేలా అవుతుందని, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చేలా చేస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ఈ విద్యాలయాలు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తూ, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక సువర్ణావకాశంగా నిలుస్తుందని నామ పేర్కొన్నారు.

# ప్రజలకు మూడు నెలల రేషన్ ఇస్తున్న ఘనత భాజాపాదే

**-భారతదేశ ఖ్యాతిని నలుమూలల వ్యాపించిన ఘనత మోడీదే**

**-11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న మోడీ**

**: లేగా రామ్మోహన్ రెడ్డి**

పాలకుర్తి,జూన్ 17(తెలంగాణ పత్రిక):

మంగళవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ అధ్యక్షతన మండల సంకల్ప సభప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో వికసిత్ భారత్ అమృత కాలంసేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి11 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రం లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగారాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. నరేంద్ర



మోడీ 11 సంవత్సరా లలో మన దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి తేస్తున్న పథకాలను గడపగడపకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఏ విధంగా నమ్మడం లేదని అన్నారు. నరేంద్ర మోడీ ఇస్తున్న మూడు నెలల రేషన్ బియ్యాన్ని మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదని అన్నారు. ఇంకా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎప్పటికీ ఓటు వేయరాని వారు పరిపాలించిన పది సంవత్సరాలలో పేద ప్రజల సొమ్ముతో కోట్ల సంపాదన చేసుకొని ఉన్నారు అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి అనే జిల్లా ప్రోగ్రామ్ కన్వీనర్ బాగాల నవీన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కడుద్దుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు ,ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,వేల్పుల దేవరాజు , బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, సీనియర్ నాయకులు నునావత్ శంకర్ ,భాధవత్ భాస్కర్, శ్రీనివాస్, ఉప్పలయ్య,రాజు,అశోక్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

మల్లాపూర్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆకస్మికంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధి లోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ



ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పి గారి వెంట ఎస్.ఐ లు రాజు ,సుదీర్ రావు మరియు సిబ్బంది ఉన్నారు

# స్పందించిన హృదయానికి ధన్యవాదములు

మందమర్రి టౌన్ జూన్ 17 (తెలంగాణ పత్రిక)




మందమర్రి పట్టణ BJP నాయకులు కోలేటి శివ పాత బస్టాండ్, అమ్మ ఆదర్శం యూత్ సంస్థ కు 100 నోట్ బుక్స్ మరియు 100 పెన్నులు ఇచ్చారు అమ్మ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిరుపేద మరియు పేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించేందుకై దాతల సహకారం కోరడమైనది అట్టి విద్యార్థులకు నావంతు గా సాయం చేస్తా అంటూ ముందుకు వచ్చిన లిమనసున్న మారాజు బీజేపీ నాయకులు కోలేటి శివ పాత బస్టాండ్ గారు స్పందించి 100 నోట్ బుక్స్ మరియు 100 పెన్నులు ఇచ్చినటువంటి మహోన్నతమైన వ్యక్తి కోలేటి శివ బీజేపీ శివకి ధన్యవాదముల

# న్యాయస్థానం చేసే పని కూడా పోలీసులే చేస్తారా ?




పోలీసులు శాంతి భద్రతల కంటే సివిల్ విషయాల్లోనే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు సివిల్ విషయాల్లో జోక్యం చేసుకుంటున్న పోలీసుల పట్ల హైకోర్టు సీరియస్ హైదరాబాద్ - బార్కస్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి స్థలంపై హైకోర్టులో పిటిషన్ వేయగా, ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని బాధితుడిని బెదిరించిన పోలీసులు దీంతో పోలీసులు బెదిరిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు బాధితుడు ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, పోలీసులపై తీవ్రంగా మండిపడ్డ హైకోర్టు శాంతి భద్రతలకంటే సివిల్ విషయాల్లోనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు ఎందుకు ? హైకోర్టులో ఉన్న పిటిషన్ ను వెనక్కి తీసుకోమని చెప్పడానికి మీరెవరు ? అంటూ పోలీసుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు ధర్మాసనం ఎన్ని సార్లు చెప్పినా మీరు మారరా ? ఎండలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారికి పోలీస్ స్టేషన్లో కనీసం మంచి నీళ్ళు కూడా ఇవ్వరు, స్టేషనరీ కూడా ఫిర్యాదుదారుడే తెచ్చుకోవాలని చెప్తున్నారని పోలీసులపై మండిపడ్డ హైకోర్టు ఇకనైనా పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని, బాధితుడిని బెదిరించిన పోలీసులపై విచారణ జరపాలని ఆదేశించిన హైకోర్టు న్యాయస్థానాలు చేసే పని చేయడానికి ప్రయత్నించడం ఆపేయాలని, సివిల్ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని పోలీసులను హెచ్చరించిన హైకోర్టు

# మద్యం సేవించి వాహానాలునడిపితే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ.

సంగారెడ్డి జూన్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం.

సంగారెడ్డి జిల్లాలోని స్కూల్ కాలేజీ వాహనాలు మద్యం తాగి నడపతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరతోష్పంకాజ్ మంగళవారం హెచ్చరించారు. డ్రైవర్లకు ముందుగానే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి విధుల్లోకి అనుమతించాలని తెలిపారు. తనికెల్లో మద్యం తాగి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాసంస్థల యజమాన్యాలకు సూచించారు. విద్యాసంస్థలు ఇప్పటినుంచే ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రతి ఒక్క పాఠశాల బస్సులను తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవర్లకు చేసి పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాల బస్సులు ఏ విధమైన యాక్సిడెంట్లకు గురైతే యాజమాన్యమే బాధ్యులు అని ఆయన తెలిపారు. ప్రజలు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ లో మోసపోరాదని తెలిపారు.



## అన్నీ వర్గాల ప్రజల మన్ననలు పొందిన కలెక్టర్



**- జిల్లా కలెక్టర్ గా సంవత్సరకాలం పూర్తి అయిన సందర్బంగా జిల్లా కలెక్టర్ జితే ష్ వి పాటిల్ ను సన్మానించినరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాద్రి జిల్లా కలెక్టర్ గా,జితే ష్ వి పాటిల్, అన్నీ వర్గాల ప్రజల మన్ననలు పొందారని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,, మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా సంవత్సరం పూర్తి అయినా సందర్బంగా,కొత్వాల, కలెక్టర్ ను శాలువా కప్పి సన్మానించి, అభినందించారు. అంగన్వాడీ వారోత్సవాలు సందర్బంగా పాతపాల్వంచ వచ్చిన కలెక్టర్ ను,కొత్వాల, కలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్ అభినందనీయులని, జిల్లా అధికార యంత్రాంగం కూడా కలెక్టర్ కు సంపూర్ణంగా సహకరిస్తున్నారని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమం లో కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, వాసుమల్ల సుందర్ రావు, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ప్రారంభించిన తుల్జా భవాని దాబాకు విచ్చేసిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట,జూన్17,( తెలంగాణ పత్రిక) సదాశివపేట పట్టణంలో నూతనంగా ప్రారంభించిన దాబాకి విచ్చేసినటువంటి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి గారికి తుల్జా భవాని దాబా ప్రొపెటర్ రాము, ప్రశాంత్ గౌడ్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, పట్లూరి నాగరాజు గౌడ్, గుండు రవి, కోవూరు శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరంజీవి, రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తుకారం, విష్ణువర్ధన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## కల్తీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు



**- జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్**

వెల్దుర్తిమండలం, జూన్, 17 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోకల్తీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాలు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు, ఎరువులు విత్తనాల విలువలను పరిశీలించారు. విత్తన కొనుగోలు తర్వాత రసీదులు కచ్చితంగా రైతులకు ఇవ్వాలనిసూచించారుకల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్,ఏ ఈ ఓ రజిత, సొసైటీ డైరెక్టర్ నరసింహులు, భూస్వామి, మరియు రైతులు పాల్గొన్నారు



# కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి








**- జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ - శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

**-సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం**

**-అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రైస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్ఠమైన చర్యలు**

**-సైబర్ నేరాల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సైన్ బోర్డు ఏర్పాటు**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 17:జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. %ళ్రజూం:// ఒఒఒ.ఎఎవతీఎతీఅఎవ.గ్రశీఙ.అఅ%/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి కి తెలియజేశారు.వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు.పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంల మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించాలని అన్నారు.ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన వేగం పరిమితికి లోబడి నడపాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ,సిఐ లు కే.కరుణాకర్,పిఎన్డి ప్రసాద్, సోమ నరసయ్య,యస్.ఐ లు శివతేజ ,డి.వెంకటేశ్వర్లు,కృష్ణయ్య,తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు చదువుతోపాటు, ఆటలు ఆడుతూ ఆరోగ్యం పై దృష్టి సారించాలి...

**- పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.**

**- రానున్న పంచాయితీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి.**

**- పిల్లలకై పార్కను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 17 :- చిన్నారులకు చదువుతోపాటు వ్యాయామం నిర్వహిస్తూ ఆటలు ఆడుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. మంగళవారం రోజు స్థానిక గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు పిల్లల పార్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, చిన్నారులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దగ్గరలో ఉన్న పిల్లలందరూ చిన్నారుల పార్క్ ను వినియోగించుకొని వ్యాయామం చేస్తూ ఆటలు ఆడుతూ చదువుపై దృష్టి సారిస్తూ వారి బంగారు భవితను ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని సాధించాలని కోరుకున్నారు. అదేవిధంగా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ, రానున్న పంచాయితీ ఎలక్షన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా సిబ్బందిని కేటాయించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసులలోలైన సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు తమ కోసం విధులు నిర్వహిస్తుంటారని, పోలీసు మీకోసం కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎలాంటి అత్యవసర సమయంలో నైన డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, పిఎస్సై మధు కృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని మోడీ 11 ఏళ్ల పాలనపై సంకల్పసందేశ సభ...

**- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 17 తెలంగాణ పత్రిక : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనపై బిజెపి నాయకులు విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు.150 డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు బి.భరత్ గౌడ్ అధ్యక్షతన సప్తగిరి హొటల్ లో జరిగిన ఇంటలెక్చువల్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా జి.కిషన్ రెడ్డి,జయశ్రీ,ప్రకాష్ రెడ్డి, వెంకట రమణి, బండ కార్తీక్ రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్ వక్తలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీ పరిపాలనలో 11సంవత్సరాలులో జరిగిన అభివృద్ధి,ప్రపంచ వ్యాప్తంగా దౌత్య రంగాలలో సాధించిన విజయాలు,ప్రజసంక్షేమ కార్యక్రమాలు, సేవ, సుశాసన






అంశాలపై మేధో,వృత్తిపరమైన అంశాలుపై వక్తలు తమ సందేశాలుతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 150 డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, ఆలపాటి లక్ష్మీనారాయణ, లంకలపల్లి దీపక్ రెడ్డి,మాజీ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మేకల సారంగపాణి, పి ఎల్ శ్రీనివాస్,కే.నాగేశ్వర్ రెడ్డి,రాయల్ కుమార్, నాగభూషణ్ రెడ్డి,మద్దర్ల శ్యాంసుందర్, వెంకట రమణి, అంబాల రాజేశ్వర్, శ్రీనివాసచారి, ఆకుల ప్రతాప్,రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి నాయకులు తదితరు పాల్గొన్నారు..

# విధేయతకు దక్కిన గౌరవం



**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సన్మానించిన.**
**- ఎస్సీ సెల్ చైర్మన్ చింతిర్యాల రవి కుమార్.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 17 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ను భద్రాద్రి జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ చింతిర్యాల రవి కుమార్ పూల బొకె అందించి శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు. నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటు పార్టీ అభివృద్ధి కోసం నాగా సీతారాములు చేస్తున్న కృషిని పరిగణలోకి తీసుకుని ప్రధాన కార్యదర్శి అవకాశం కల్పించారని, పార్టీని నమ్ముకున్న వారికి అధిష్టానం ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రైతుకు ఎంతో లాభం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం







**- రైతును రాజును చేసేందుకె ప్రభుత్వం కృషి.**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.**
**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక ) కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం రోజున స్థానిక ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు అనంతరం మిర్జాంపేట గ్రామంలో 13 లక్షల రూపాయలు దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.రైతు భరోసా ఈ వర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుందన్నారు. ఇప్పటికే రెండు ఎకరాల వరకు ప్రభుత్వం అందజేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాతో పాటు, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుందన్నారు. రైతుకు లాభం చేసిన ప్రభుత్వం ఈ 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ వేసవి కాలంలో టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలను కూడా కాపాడడం జరిగిందని గత ప్రభుత్వంలో ఇసుక ,మట్టి మాఫియా జోరుగా జరిగిందని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇసుక మాఫియాను అరికట్టి ఎవరైనా ఇల్లు కట్టుకుంటే వారికి ట్రాక్టర్ల ద్వారా తీసుకపోయేందుకు వెసులుబాటు కల్పించామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో అక్కడక్కడ చెరువులలో ఇటుక బట్టీల యజమానులు ప్రస్తుతం బట్టీలకు మట్టిని ప్రభుత్వానికి లారీకి రూపాయలు 2700 జిల్లా కలెక్టర్ ధర నిర్ణయిస్తే ఆధర ప్రకారమే బట్టి యజమానులు మట్టిని తీసుకపోతున్నారని ఈ మట్టి తీసుకపోవడంలో నేను ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరైనా నిరూపిస్తే దానికి సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయం లోని ఈ దేవుని సాక్షిగా చెప్పుతున్నానని సవాల్ విసిరారు. మట్టి తీసుకపోయే యజమానులు రేపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇటుక తక్కువ ధరకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగిందని వారు అందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో ఎంతమంది కి భూమి ఉండి కట్టుకునే ఆలోచన ఉంటే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్దంపేట గ్రామంలో 2009లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పందిళ్ళ, లక్ష్మీపూర్, పెద్దంపేట మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కోటి రూపాయలతో బీటీ రోడ్డు వేయించాను అన్నారు. 2009 నుంచి 2014 వరకు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఏ గ్రామాల్లో చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదన్నారు. మిర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతర రోడ్డుకు బీటీ రోడ్డు వేయిస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని వరితో పాటు రైతులు పంట మార్పిడి చేసి అధిక లాభాలు పొందాలని రైతన్నలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య,మునీర్,తుల మనోహర్ రావు,శివకృష్ణ, బంగారి రమేష్, మాదాసు సతీష్, ఎండీ సజ్జు, సబ్బానీ రాజమల్లు, ఓరిగంటి కొమురయ్య, రానవేణి శ్రీనివాస్, యండీ ఇబ్రహీం మండల నాయకులు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపీడీవో పూర్ణచందర్ ఆయా గ్రామాల ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ తనదైన ప్రత్యేకతను చాటారలితుంబూరు దయాకర్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 17)ఖమ్మం : జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.



భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

హుజురాబాద్ జూన్ 17 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశరామ్ రావు తల్లి లింగమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం పరమార్శించి సంతాపం తెలిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, ఓడేడు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాపారావు, రాజేశ్వర్ రావు, సదానందం తదితరులు ఉన్నారు.



# రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**- కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి..**



హుజురాబాద్ జూన్ 17 (తెలంగాణ పత్రిక) రైతుబంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి,, ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొని రైతు బందు నిధులు విడుదల చేయడం పట్ల దన్యవాదాలు తెలుపుతున్నం అని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, తనుగుల తాజా మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి మాట్లాడారు.ప్రస్తుత పంట సాగు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త రైతులకు ఈ బెట్టుబడి సహాయం ఎంతో లబ్ధి చేకూరుతుందని రామస్వామి అన్నారు. నిజానికి రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.

# వానమ్మ నీవు ఎక్కడ....

తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ 17తల్లాడ మండలంలో పత్తి రైతులు ఆందోళన. సరైన వర్షపాతం లేకపోవడం వల్ల అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు పంట పొలాల్లో పత్తి విత్తనాలు నాటారు సుమారు నెల రోజులు అవుతున్న నేపథ్యంలో వర్షాలు లేకపోవడం వల్ల రైతన్నలు దిగులు చెందుతున్నారు కొందరు రైతులు పొలాల్లో విత్తనాలను పురుగులు తింటున్నాయి,రైతులు వరి ధాన్యాన్ని కూడా తమ పొలాల్లో నారుమడిగా పోసి వర్షం కోసం ఎదురు చూస్తున్న వైనం తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో కనిపిస్తుంది .ఇది ఇలా ఉండగా ముందస్తు కురిసిన వర్షానికి కొందరి రైతుల పొలంలో మొలకలు రావడం జరిగింది వర్షపాతం లేక మొలకలు వాడిపోతున్న వైనం మండలంలోని గ్రామాల్లో కనిపిస్తుందిఅలాగె కొందరు రైతులు డ్రిప్ సిస్టం ద్వారా పొలాలకు నీటిని అందించడం



జరుగుతుంది మరి కొందరు రైతులు కేవలం వర్షం పైన ఆధారపడి ఉండటం వల్ల దిగ్భ్రాంతికి లోన్ అవుతున్నారు

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. జగన్నాధపురం గ్రామపంచాయతీ లోని. ప్రజా వేదిక వద్ద కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.రైతును రాజుని చేసి, వ్యవసాయాన్ని పండుగ చేయటమే తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వానాకాల రైతు భరోసా ద్వారా ఎకరానికి 6వేల రూపాయలు చొప్పున రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ప్రారంభించారు. అందులో భాగంగా సోమవారం రాత్రి నుండి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైకం జమ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహ నిర్మాణ, శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో రైతు వేదిక ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రం లోని 71 లక్షల మంది రైతులకు 9 వేల కోట్ల రూ"లు రైతుభరోసా క్రింద రైతులకు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ దే అన్నారు. రైతు క్షేమంగా ఉంటేనే రాజ్యం బాగుంటుందని అన్నారు. రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమానికి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న అధ్యక్షత వహించగా జిల్లా ఆర్టిఏ. సభ్యులు బాదర్ల జోషి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మాలోత్ నందా నాయక్, మాజీ ఎంపీటీసీ మూడ్ ఉషారాణి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు, ఆచార్యులు, కొండం పుల్లయ్య, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్ రావు, గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, అలెక్స్, పాకాయలపాటి రోషయ్య చౌదరి, బానోత్ బాలాజీ, కామా చారి, కవిత అజ్మీరా రమేష్, తిప్పిరెడ్డి వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొమ్మకాని రాందాస్ నాయక్, బండపల్లి వెంకట నారాయణ, బాదర్ల నాగేశ్వరరావు, రాంకోఠి, లక్ష్మణ్,రైతులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

**- ముస్తాబాద్ పంచాయతీ కార్యదర్శి మోతె రమేష్**

ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజున గ్రామంలోని మటన్ షాప్ యజమానులతో పంచాయతీ కార్యదర్శి మోతె రమేష్ సమావేశం ఏర్పాటు చేశారు.కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి అని మరియు మేకలు, గొర్రెలను సంబంధిత వెటర్నరీ అధికారులచే ధృవీకరణ చేసిన తర్వాతనే అమ్మకాలు చేయాలని తెలిపారు.అలాగే రోడ్డుపైన కాకుండా షటర్ లోనే మటన్ అమ్మకాలు చేయాలని,షాప్ ముందు పరిశుభ్రత పాటించాలని, నిబంధనలు




పాటించని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ఘనంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం...

**- వీణవంక సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి..**

వీణవంక ప్రతినిధి,జూన్ 17( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శివాలయంలో మంగళవారం హుజురాబాద్ ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేస్తూ, సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ జి రమాదేవి హాజరై మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ పిల్లలకు అక్షరాభ్యాసం తో చదువు నేర్చుకోవడం ఆరంభం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసినందని, అంగన్వాడి కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పిల్లలకు ఆంగ్ల విద్యను అందించడంలో అంగన్వాడీ టీచర్లు సంసిద్ధతతో ఉన్నారని, అంగన్వాడీ కేంద్రాలు



ఆలనా- పాలనా కేంద్రాలుగా పేరుగాంచాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఐసీపీసీ కోఆర్డినేటర్ రమేష్,ప్రథం ఎన్జీవోలు నితీష్,రోహిణి వీణవంక క్లస్టర్ అంగన్వాడి టీచర్లు, తల్లులు, ప్రీ ప్రైమరీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం..



**- ఎస్సై సునీల్.**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 17. కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై ( డ్రగ్స్) పై అవగాహన సదస్సును ఎస్సై సునీల్ నిర్వహించారు. మొబైల్ కు ఓటిపి వచ్చినచో సైబర్ నేరగాళ్లకు ఓటిపి నంబర్లు చెప్పవద్దని యువకులకు సూచించారు. మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనం నడిపినచో తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని యువకులకు సూచించారు. ఎస్సై సునీల్ వెంట పోలీస్ సిబ్బంది గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సెల్ ఫోన్లు దొంగలను పట్టుకున్న బోయిన్ పల్లి పోలీసులు

**- నిందితుల నుంచి 77 సెల్ ఫోన్లు,రెండోదిచక్ర వాహనాలు స్వాధీనం**
**- వెల్లడించిన ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి**
**- పాల్గొన్న ఇన్స్పెక్టర్లు సర్దార్ నాయక్, తిరుపతి రాజ్**




సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 17 తెలంగాణ పత్రిక : బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాడ్బండ్ చౌరస్తా వద్ద సోమవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులు నంబర్ ప్లేట్లు లేని రెండు ద్విచక్ర వాహనాలతో అనుమానాస్పదంగా పారిపోతుండగా వారిని అరెస్టు చేసినట్టు బేగంపేట ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఉత్తర మండల డిసిపి సాధన రశ్మి పెరుమాళ్,అదనపు డిసిపి పి.అశోక్,ఆదేశాలతో బేగంపేట్ డివిజన్ ఏసిపి పి.గోపాల కృష్ణమూర్తి,ఆధ్వర్యంలో బోయిన్ పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వి.సర్దార్ నాయక్, బోయిన్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.తిరుపతి రాజు,సబ్ ఇన్స్పెక్టర్ వి.శివశంకర్,వై.లక్ష్మయ్య, డి. తుల్జారాం, కె.సత్యనారాయణ,కే.చందర్,వి లక్ష్మయ్య, కల్పన,మణిమాల తో కలిసి పత్రిక సమావేశంలో ఏసిపి గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ సోమవారం తాడ్బండ్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులు నంబర్ ప్లేట్లు లేని రెండు ద్విచక్ర వాహనాలతో అనుమానాస్పదంగా పారిపోతుండగా వారిని అరెస్టు చేసినట్టు వెల్లడిస్తూ పోలీసులు విచారణలో వారి వద్ద నుండి 77 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి తెలిపారు.గతంలో కూడా నిందితులు సైబరాబాద్ పరిధిలోని మేడ్చల్, మియాపూర్,అత్తాపూర్,బాచుపల్లి,చందానగర్,నార్సింగి పోలీస్ స్టేషన్ ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఏసిపి తెలిపారు.. ఈనెల 13 న మధ్యాహ్నం 12 గంటలకు ఉప్పల్ పీర్జాదిగూడకు చెందిన కోలా రాజా నర్సింహ మధ్యాహ్నం 13.30గంటలకు తాడ్బండ్ సిగ్నల్ దాటుతుండగా బైక్ దగ్గర పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తికి సహాయం చేయడానికి ప్రయత్నించాననని,ఇంతలో మరొక వ్యక్తి గాయపడినట్లు నటిస్తు అతని దృష్టిని మళ్లించి అతని వద్ద మంచి రియల్ మీ సి 53 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ దొంగిలించి,ఇద్దరు బైక్ పై పారిపోయారని,వెంటనే బాధితుడు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఏసీపి గోపాల కృష్ణమూర్తి తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బోయిన్ పల్లి క్రైమ్ బృందం నిందితులను గుర్తించడానికి దాదాపు 250 పైగా సిసి కెమెరాలను పరిశీలించారని ఏసిపి తెలిపారు.నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు విలువ సుమారు రూ.25లక్షలు ఉంటుందని ఏసిపి గోపాల కృష్ణమూర్తి తెలిపారు. మీరు ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చి హైదరాబాద్ మల్లాపూర్ హౌసింగ్ బోర్డ్ లో నివాసంఉంటున్న గంట చిన్న,శ్రీకాంత్ ప్రధాన్,ఆవుల గోపిరావు లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏసిపి గోపాల కృష్ణమూర్తి తెలిపారు.మరో నిందితుడు జాగీర్ తప్పించుకు పోయాడు,త్వరలోనే జాగీర్ ను పట్టుకుంటామని వెల్లడించారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలియజేశారు.ముగ్గురు సెల్ ఫోన్ దొంగలను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన బోయిన్ పల్లి క్రైమ్ సిబ్బందిని అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమం లోతులసి దాస్,మురళి,రాజశేఖర్,మనోహర్, బి.సునీత,శివ,దశరథ్ తదితరులు పాల్గొన్నారు..

# అమ్మ మాట- అంగన్వాడి బాట





రాయికోడ్ జూన్ 17 తెలంగాణ పత్రిక: రాయికోడ్ మండల పరిధిలోని ధర్మపూర్ లో అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో బాగంగా సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాటు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ 3నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని బడిబాట కార్యక్రమం లో భాగంగా గృహ సందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలియజేయడం జరిగింది పిల్లలకు %ాఖ+,ఖఖ+% ఆటపాటల ద్వారా విద్యా నేర్పించి , పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీలకు,బాలింతలకు ఇస్తారని తల్లులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ శ్వేత తల్లులు,పిల్లలు అంగన్వాడీ మంజుల కార్యకర్తల పాల్గొన్నారు

# "ఆయిల్ పామ్" సాగుకు అన్ని విధాలుగా ప్రోత్సాహం

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**
**- ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించిన అధికారులు**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17: గణనీయమైన దిగుబడితో అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు కోసం ఆదర్శ రైతులు ముందుకు రావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ నేతృత్వంలో ఉద్యానవన శాఖ అధికారులు మంగళవారం ఆర్మూర్ మండలం చేపూర్ లోని ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న లక్షన్నర ఆయిల్ పామ్ మొక్కలను పరిశీలించి, క్షేత్రస్థాయి పరిస్థితిని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ఈ పంట సాగు వల్ల కలిగే లాభాల గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. దేశవ్యాప్తంగా స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర దేశాల నుండి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు దేశానికి కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు అయ్యే వ్యయంలో కూడా అధిక మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ సబ్సిడీ రూపంలో కంపెనీలకు చెల్లిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రెండు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును జిల్లా రైతాంగం అందిపుచ్చుకుని, ఆయిల్ పామ్ సాగు ద్వారా ఇతోధికంగా లాభాలు సాధించాలని కలెక్టర్ హితవు పలికారు.

# రాష్ట్రంలో కోపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17:రాష్ట్రంలో కోపరేటివ్ యూనియన్ సంస్థకు హైదరాబాద్ మరియు వరంగల్ నందు రెండు శిక్షణ కేంద్రాలు ఉంటే నేను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించబడిన తర్వాత కోపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేయాలి అనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వానికి శిక్షణ కేంద్రాలు ఎక్కువ చేయాలని విన్నవించడంతో రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు శిక్షణా కేంద్రాలను చేయడం జరిగింది. నిజామాబాద్, మహబూబ్నగర్ ,ఖమ్మం మూడు ప్రాంతాలలో నూతన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగింది మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మూడు శిక్షణ కేంద్రాలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, రాష్ట్ర కోపరేటివ్ సెక్రటరీ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. త్వరలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో నిజామాబాద్ లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. శిక్షణ తరగతులు నిజామాబాద్ లోనే ఇస్తామని తెలియజేస్తున్నాను మానాల మోహన్ రెడ్డి అన్నారు.

# రెండున్నరఏళ్ళు దాటితే అంగన్వాడీకీ పంపాలి

**- సీడీఎస్ సూపర్ వైజర్ కవితా రాణి**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17రెండన్నర ఏళ్ల నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్వాడీ స్కూల్ కు పంపించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవితారాణి అన్నారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్యంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి సూపర్ వైజర్ కవితారాణి వివరించారు. ఈ సందర్భంగా కవితరాణిమాట్లుడుతూ అంగన్వాడీ లో అందించే ఆటపాటలతో కూడిన విద్యా ప్రాముఖ్యత, వారి పోషకస్థితిని అంచనా వేయడం, రోజు వారిగా టైమ్ పూకారం, విద్య బాధన చేయడం జరుగుతుందన్నారు.మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అబివృద్ధి, బ్లాక్స్ ఫజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య భోధన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగా అంగన్వాడీ లో చేరిన పిల్లలకి సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని కవితరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష , అంగన్వాడి టీచర్లు అరుణ, మధవి, ఆశా వర్కర్లు, తల్లులు,గర్భిణీలు, బాలింతలు, తదితరులు, పాల్గొన్నారు.


# ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి వెళ్లడమే బిజెపి లక్ష్యం

**- బిజెపి పార్టీ వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్.**



వనపర్తి జిల్లా జూన్ 17 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం కార్యాల రంగాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని వేమారెడ్డి, బిజెపి పార్టీ వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, విచ్చేసి, మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిది కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి 370 ఆర్టికల్ తొలగింపు త్రిపుల్ తలాక్ కరోనా సందర్భంలో ఉచిత వ్యాక్సినేషన్ 14, 15, ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు ఈ దేశంలో మౌలిక సదుపాయ కల్పన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం భారీగా ఖర్చు చేయడం జరుగుతుంది రైల్వే ఆధునికరణ రోడ్డు రవాణా 0 గ్రామాల్లో రోడ్డు త్రాగునీరు గ్రామపంచాయతీ అభివృద్ధి నరేంద్ర మోడీ నిధుల ద్వారానే రావడం జరుగుతుంది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశం అనేక రంగాల్లో ముందుకు వెళ్తుంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగో స్థానానికి రావడం నరేంద్ర మోడీ తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో దేశం ఆర్థికంగా ముందుకు వెళు తుంది రాబోయే రోజుల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి వెళ్లడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని వారన్నారు బిజెపి అంటే అవినీతి లేని భారతదేశ అని చూడాలన్నదే బిజెపి పార్టీ యొక్క లక్ష్యమని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మాధవ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పాతపల్లి దేవేందర్, నాయుడు ప్రకాష్ శెట్టి, గోవింద నాయుడు, చిన్న గుమ్మడం ఆంజనేయులు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మొగిలి, రఘు, కెఎన్ గోవింద నాయుడు, దళిత మూర్చ మండల అధ్యక్షుడు రాములు గిరిజన మూర్చ మండల అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కుబేర్ బిజెపి సీనియర్ నాయకులు మురళి చారి, శివారెడ్డి, భూత అధ్యక్షులు బీచ్పల్లి నరేష్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17నేడు నిజామాబాద్ లిపోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., రెంజల్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్

1) పోలీస్ స్టేషన్ మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు

2) రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

3) 5%ా% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.

4)వాహనాల పార్కింగ్ చూసారు.

5)రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.

6) గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.

7) సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు

8) గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు.

9) సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనరు.

ఈ సందర్భంగా బోధన్ %ూబ్రూ% శ్రీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. విజయ్ బాబు, రెంజల్ కె. చంద్ర మోహన్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 17జూన్ ( తెలంగాణ పత్రిక)జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి రోహిత్ రాజు తో కలసి రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ నెల చివరి నాటికి రహదారులపై ఉన్న గుంతలు అన్ని పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రామవరం ట్రామా కేర్ కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో సిపిఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ ఇవ్వాలని



ఆదేశించారు.ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్ మరియు చిన్న బజార్ ప్రాంతాలలో పార్కింగ్ కొరకు అనువైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు.రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు అనంతరం రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్,జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా సహస్రనామ స్తోత్రపారాయణం శ్రీ పంచరత్నం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక 17 జహీరాబాద్ ప్రతి మంగళవారం దత్తగిరి కాలనీ సరస్వతి మందిరంలో గణపతి ప్రార్ధన శ్రీ సంకట మోచన గణపతి స్తోత్రం మరియు శ్రీ లలితా సహస్రనామ స్తోత్రపారాయణం శ్రీ పంచరత్నం శ్రీ దేవి అపరాధ క్షమాపణ స్తోత్రం దక్షిణామూర్తి స్తోత్రం కృప కష్టకం హనుమాన్ చాలీసా పారాయణం కాలభైరవాష్టకం పారాయణం చేయడం జరిగినది

## రింగ్ రోడ్డు చుట్టూ మురుగునీరు శాశ్వత పరిష్కారం లేనట్టేనా?



తెలంగాణ పత్రిక జూన్ 17/తల్లాడ తల్లాడ మండల కేంద్రంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లు పైకి , కొన్నిచోట్ల డ్రైనేజీ పూడిక తీనందున బ్లాక్ అయ్యి వాటర్ రోడ్లపైకి రావడం, పట్టణ ప్రజలు దుర్వాసనకు వ్యాధుల బారిన పడుతున్నాను అలాగే రింగ్ రోడ్డు సెంటర్లో ఆటోమొబైల్స్, కిరాణా షాపుల, నుంచి వస్తున్న ప్లాస్టిక్ సంచులు డ్రైనేజీలో కలిసి నీటి మరియు భూ కాలుష్యం జరుగుతుంది. కొన్నిచోట్ల త్రాగునీరు పైప్ లైన్స్ డ్యామేజ్ కావడం వల్ల డ్రైనేజీ వచ్చే నీరు అందులో కలవడం వలన నీరు కలుషితమై ప్రజలు వాటిని తాగి తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు.తల్లాడ మండల పరిసర ప్రాంతాల గ్రామాల్లో కూడా ఇదే దుస్థితి నెలకొంది. పంచాయతీసిబ్బందిని ప్రశ్నించి విషయం తెలపగా వారు పెడచెవిన పెట్టారని. సామాన్య ప్రజలు వాపోతున్నారు.అలాగే చికెన్ షాపుల నుండి వచ్చిన వ్యర్థాలను చెరువులలో చేపల మేతగా వేయడం వలన నీరు కలుషితం జరుగుతుంది ఆ నీటిని రైతులు తమ వ్యవసాయ పనులకు ఉపయోగించడం వలన కలుషిత నీటి వల్ల అనేక రకాల ఇన్ఫెక్షన్స్ రావటం జరుగుతుందని రైతులు తెలిపారు.

# ఈనెల 22న జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశం ను జయప్రదం చేయండి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 17) కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్ , చిలకల వెంకట నరసయ్య , చిత్తారు సింహాద్రి యాదవ్ ఈనెల 22 ఆదివారం నాడు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని , ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు , యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ , ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు , గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు , అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి లు ఖమ్మం లో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు . ఈనెల 22 న ఖమ్మం బైపాస్ రోడ్ లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశము యొక్క కరపత్రాల ఆవిష్కరణ జరిగింది . ఆవిష్కరణ అనంతరం మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలక పాత్ర వహించారని , అయినా రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని , గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా , కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని , అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం పాడివృత్తిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని , రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని , యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని , కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని , ఎన్ సి డి సి , ఎస్ ఆర్ డి పి స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని , తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్ ,



గూదే భద్రయ్య , జొన్న బోయిన పాపయ్య , డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య , మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు , సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య , మల్లె బోయిన ఉపేందర్ , బట్ట కోటేశ్వరరావు , మంద నాగేశ్వరరావు , దొంతబోయిన ఉపేందర్ , తెల్లబోయిన రమణ తోడేటి లింగరాజు , వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు , పెద్దిబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి...

**- గడువులోగా మొదటి చీర అందించాలి రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి**

**- బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసాము**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించిన విప్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 17 రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు.కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు.ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు



సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి



రాయికల్ జూన్ 17(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తనిఖీ ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల ఫిర్యాదులు పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశు భ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సుదీర్ రావు ,ఏఎఐ దేవేందర్ నాయక్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

శివంపేట/తెలంగాణ పత్రిక17శివంపేట మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మొన్న జరిగిన ఆపరేషన్ సింధూరులో పాల్గొని నేడు స్వగ్రామం పెద్ద గొట్టుముక్కల విచ్చేసిన సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో వారికి ఘనంగా స్వాగతం చెప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో



స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మొన్న ఆపరేషన్



సిందూర్ లో చనిపోయిన అమర జవాన్లకు ఘనంగా నివాళు లర్పించడం జరిగింది

## నగర పరిశుభ్రత మన అందరి బాధ్యత




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 17,గోపినగర్ బస్తీ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య పనులను.ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,బహిరంగ ప్రదేశంలో చెత్త వేయటం చట్టరిత్య నేరం, మనమందరం కలిసి బస్తీని పరిశుభ్రంగా మారుద్దాం. మనం మారుదాం - మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పారిశుధ్యం అవగాహన సదస్సు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం, మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణకు మందులు చల్లడం, నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, నర్సింహ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ఎస్.ఆర్.పీ బాలరాజ్, నర్సింహా, మల్లేష్ యాదవ్, పెంటయ్య, సాయి, షైబాజ్, పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలి



### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని 1 వ వార్డు ఇల్చిపూర్ లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని ఈ భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోని భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని చూచించారు. అలాగే భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవిన్యూ రికార్డ్ లను సరిచూసుకుని రెవిన్యూ భూభారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, అన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరిచలని తహసీల్దార్ జనార్ధన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, రెవిన్యూ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు



రేగోడు ఎస్సై పోచయ్య . ( తెలంగాణ పత్రిక రేగోడు 1 7) సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగోడు ఎస్ఐ పోచయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు ఓటీపీ చెప్పకూడదని తెలిపారు, వాట్సాప్ డీపిల తో కూడా జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ఆన్లైన్లో షాపింగ్ చేస్తే బహుమతులు వస్తాయని మోసాల ప్రకటలను నమ్మకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫిరోజ్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

o

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ,రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు.గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉంటూ పిచ్చి మొక్కలను,వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు.ఎస్సీ, ఎస్టీ ,బి.సి మైనారిటీ,కె.జి.బి.వి హాస్టల్స్ లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు.ప్రతి శుక్రవారం రోజు ఫ్రై డే- డ్రై డే గా పాటించాలన్నారు.ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు.ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు.మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్టవచన్నారు.వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలు



తీసుకోవాలన్నారు.మెడికల్ సిబ్బంది,మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి,ట్యాంకులలో స్వచ్ఛమైన మంచి నీరును ట్యాంకులలో నింపాలన్నారు.ప్రతి గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్. ఓ ప్లాంట్ వాటర్ ను ఉపయోగించుకోవాలన్నారు.రెసిడెన్షియల్ హాస్టల్స్ ఆవరణ పరిధిలో ఉన్న చెత్త , చెదారం ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు.వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.త్రాగు నీటి పరిశు




భ్రత,క్లోరినేషన్,పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు.నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు.ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ హాస్టల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభా రాణి,జిల్లా పంచాయతీ అధికారి సునంద,జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్,మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఎం.పి. ఓ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ సోసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ కు ప్రభుత్వ ప్రణాళిక**

**- ప్రతి సోసైటీ జూన్ చివరి నాటికి కనీసం 50 శాతం చీరల ఉత్పత్తి పూర్తి చేయాలి**

**- ప్రతి రోజు రెండు మూడు షిఫ్టుల్లో పవర్ లూమ్స్ లలో పని జరగాలి**

**- చీరల ఉత్పత్తి పురోగతి పై చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 17 వస్త్ర పరిశ్రమ సోసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, చీరల ఉత్పత్తి ఆర్డర్ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి మ్యాక్స్ సంఘాల సభ్యులు, ఆసాములతో చీరలు ఉత్పత్తి పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్దేశిత గడువు లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్ ద్వారా వస్త్ర పరిశ్రమ కార్మికులకు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని, మిగిలిన 4 నెలలు కూడా ఉపాధి లభించే విధంగా ప్రభుత్వం తరపున ఇతర శాఖల నుంచి కూడా పెద్ద ఎత్తున ఆర్డర్లు నేత కార్మికులకు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. అనంతరం చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ..చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యులకు 2 చీరలు పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని అన్నారు.మొదటి చీర పంపిణీ చేసేందుకు సిరిసిల్లలోని 131 మ్యాక్స్ సొసైటీ పరిధిలోని 16 వేల 424 పవర్ లూమ్స్ కు 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ జనవరి , మార్చి నెలలో 2 దశలలో అందించిందని అన్నారు.మొదటి దశ 2 కోట్ల 12 లక్షల మీటర్ల చీరలు ఉత్పత్తి ఆర్డర్ కు ఇప్పటి వరకు సిరిసిల్ల చేనేత సొసైటీ నుంచి 50 లక్షల 55 వేల మీటర్ల ఉత్పత్తి పూర్తి చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. చీరల ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంబంధిత మ్యాక్స్ సంఘాల సభ్యులకు సూచించారు. 45 రోజుల గడువు లో 3.5 కోట్ల మీటర్ల చీర ఉత్పత్తి చేయాలని, ప్రతి సోసైటీ పరిధిలో ఉన్న పవర్ రూమ్స్ పూర్తి స్థాయిలో చీరల ఉత్పత్తి చేయాలని, రోజూ ఉదయం, రాత్రి షిఫ్టుల్లో పని చేయాలని అన్నారు.పవర్ లూమ్స్ లలో కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పాత బకాయిలను దాదాపు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేశామని, ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని శాఖల నుంచి బట్ట ఉత్పత్తి ఆర్డర్లు చేనేత సోసైటీలకు వస్తుందని, స్కూల్ , అంగన్ వాడి ఏక రూప దుస్తులు ఆర్డర్ అందించామని, రాబోయే రోజుల్లో దేవాదాయ శాఖ నుంచి కూడా మరో ఆర్డర్ వస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్రింద ప్రభుత్వం అందించే ఆర్డర్ చాలా పెద్దదని, దాదాపు సంవత్సరానికి 9 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సోసైటీలు చీర ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో ఆర్డర్ పూర్తి చేయాలని అన్నారు.ప్రతి సోసైటి కు కేటాయించిన లక్ష్యంలో కనీసం 50 శాతం జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత సోసైటీ ఆర్డర్ రద్దు చేసి 50 శాతం పూర్తి చేసిన సోసైటీలకు ఆర్డర్ అందిస్తామని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్ లన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతి వారం 4 వేల నుంచి 5 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.అనంతరం సొసైటీల వారీగా చీరల ఉత్పత్తి పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేసి వారి నుండి ఖచ్చితమైన ఆర్డర్ వివరాలను నమోదు చేశారు.టెక్స్టైల్స్ పార్క్ యజమానులతో సమావేశంసిరిసిల్ల సమీపంలోని టెక్స్టైల్స్ పార్క్ యజమానులతో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టెక్స్టైల్స్ పార్క్ యజమానులు తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని వస్త్రం ఉత్పత్తి ఆర్డర్లు ముందస్తుగా ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ ను కోరారు. వివిధ శాఖలకు అవసరమైన ఆర్డర్స్ అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు,ఏడీ రాఘవరావు, వివిధ మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు యజమానులు ఆసాములు, టెక్స్టైల్స్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు లో బాగంగా బీబీనగర్ మండలంలోని గుర్రాలదండి గ్రామం,వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ హాజరై,రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ సదస్సులో హాజరై రైతులతో మాట్లాడి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు.భూ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.భూ సమస్య ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని,అట్టి దరఖాస్తులు నేరుగా మీ గ్రామాలలో మీ ఇంటి వద్దనే రెవెన్యూ అధికారులు దరఖాస్తులు



పరిశీలించి, పరిష్కరిస్తారన్నారు.భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్ట ప్రకారం రైతులకు మేలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు సూచించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి రైతుకు న్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో మీ గ్రామాల



వద్దనే భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు.భూభారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసుపుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోని పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు.సదస్సులో సంబంధిత అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# ప్రయాణికులకు కల్లూరు విందు భోజనం

కల్లూరు జూన్ 17 ,(తెలంగాణ పత్రిక) హైదరాబాదు నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు వయా ఖమ్మం మీదుగా కల్లూరు ఎన్.ఎస్.పి లో గల విందు భోజనం ఆరు దశాబ్దాలుగా నిర్విరామంగా భోజనం ప్రియులకు రహదారి ప్రయాణికులకు లారీ వాహనదారులకు నాడు 25 పైసల నుంచి నేడు 120 రూపాయలు దాకా రుచికరమైన వంటకాలతో బలవర్ధకమైన తమిళనాడు మసాలా దినుసూతులతో ఆంధ్ర స్వచ్ఛమైన కూరగాయలు మరియు ఆకుకూరలతో వేడివేడిగా వడ్డించే వరంగల్ సాంబ మసూర బియ్యంతో తాతల కాలం నాటి కట్టెల పొయ్యి మీద వంట చేసి గుమగుమలాడే రుచికరమైన విందు భోజనం ఆహారాన్ని జాతీయ రహదారి పక్కన ఉన్న చౌదరి, లక్ష్మీ గణపతి, రేణుక ఎల్లమ్మ ,హెూటల్స్ లో గుమగుమలాడే రుచికరమైన కల్లూరు విందు భోజనంతో ప్రయాణికుల కడుపు నింపుతున్న ఎన్.ఎస్.పి హెూటల్స్ పై ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. హైదరాబాద్ వయా ఖమ్మం టు రాజమండ్రి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు. లారీ వాహనదారులు. భోజనం ప్రియులు. మార్గమధ్యంలో కల్లూరు పట్టణం మీదుగా ఎన్.ఎస్.పి చేరుకుంటారు. అక్కడున్న ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటు చూసినా హెూటల్లో పచ్చని అరిటాకులు టేబుల్స్ మీద వేసి వేడివేడి వంటకాలతో ఆహ్వానిస్తుంటారు. రోజు వేలాదిమంది వాహనదారుల కడుపు నింపుతున్న హెూటల్స్ పై తెలంగాణ పత్రిక రిపోర్టర్ చెవుల నరేష్ ను భోజనం ప్రియులు సంప్రదించారు, వారిచ్చిన వివరాల ప్రకారం కల్లూరు ఎన్. ఎస్.పి హెూటల్స్ లో విందు భోజనం చేసాం. వేడివేడి రుచికరమైన



వంటకాలు వడ్డించారు. అందులో వేజ్, నాన్ వెజ్ రెండు ఉన్నాయి. అందులో ఆమ్లెట్ అత్యంత రుచికరంగా ఉంది. అతి తక్కువ రేటుకే 130 రూపాయలు తీసుకున్నారు. హెూటల్స్ యజమాన్యం గౌరవ మర్యాదలతో అద్భుతంగా నాణ్యమైన ఇంటి భోజనం వడ్డించారని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎన్విరామంగా కల్లూరు జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రయాణికులకు అన్నివేళలా టీ. టిఫిన్. భోజనాలు అందుబాటులో ఉండటం ప్రయాణికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు కె వన్నె తెచ్చిన బ్రాండ్ కల్లూరు ఎన్. ఎస్. పి విందు భోజనం పై ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు. ప్రముఖులు. రాజకీయ వ్యాపార వేత్తలు. లారీ ఓనర్స్. నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- డీసీసీ నాయకులు నాగరాజ్ గౌడ్**



కామారెడ్డి,జూన్18 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం క్రింద పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచే రైతు భరోసా పథకం క్రింద డబ్బులు జమ అవుతాయని ప్రకటించి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వుంటుందని స్పష్టం చేశారన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా వారి ఖాతాల్లో ఎకరాకు రూ 6,000 చొప్పున జమ చేసేందుకు నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ యావత్ రైతాంగానికి తీపి కబురు అందించారన్నారు ప్రజా పాలనలో వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని రైతులకు ఆర్థికంగా చేయూత అందించి వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు సకాలంలో పంట పెట్టుబడి సాయం అన్నదాతకు అందించడం ద్వారా విత్తనాలు, ఎరువులు వ్యవసాయపు అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం...

వీణవంక ప్రతినిధి, జూన్ 17( తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా డీఎంహెచ్వో డిటిసిఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ – టీబి అలర్ట్ ఇండియా వారి సహకారం తో వీణవంక పి హెచ్ సి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మంగళవారం వీణవంక మండలం పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక పి హెచ్ సి మెడికల్ ఆపిసర్ డాక్టర్ వరుణ, రోసోర్స్ పర్సన్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ హాజరుకావడం జరిగిందిఈ కార్యక్రమంలో జమ్మికుంట టియు ఎస్ టి ఎస్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలునిర్వహించుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ... భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబి ని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా భారత దేశంలో టీబి వ్యాధిని అంతమొందించ వచ్చని సూచించారు. ఈ టీబి ఛాంపియన్ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పి హెచ్ సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇస్తున్నామన్నారు, శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది అని వీణవంక పీహెచ్సీ మెడికల్ ఆపిసర్ డాక్టర్ వరుణ తెలిపారు. జిల్లా





క్షయ నివారణ విభాగం, జెనరల్ హెల్త్ సిబ్బంది, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సమన్వయంతో ఈ టీబి ఛాంపియన్ /కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో టీబి వ్యాధిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టియు ఎస్ టి ఎస్ శ్రీనివాస రెడ్డి, హెల్త్ సూపెర్వైజర్ శ్రీధరా చారి, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది గీతాంజలి, తిరుపతి, ఏఎన్ఎం ,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

**- ఇప్పటి దాకా మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 17వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా



మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతితో నూతన అధ్యయనానికి శ్రీకారం...

**- వీణవంక మండల తహసిల్దార్ రజిత..**

వీణవంక ప్రతినిధి, జూన్ 17( తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి చట్టాన్ని అమల్లోనికి తెచ్చి, గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ, భూ సమస్యలు తీరుస్తుంది. వీణవంక మండలం గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ, మంగళవారం బొంతుపల్లి గ్రామంలో వీణవంక మండల తహసిల్దార్ రజిత ఆధ్వర్యంలో సిబ్బంది, భూ సమస్యల పరిష్కారానికి అర్జీలను అందజేశారు. బొంతుపల్లి మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, జిన్నారపు శివకుమార్ లు మండల తహసిల్దార్ రజితను శాలువా కప్పి , ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో భూ సమస్యలను సత్వర పరిష్కారం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో బొంతుపల్లి గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ కళాశాలలో వేగంగా అడ్మిషన్లు

**- పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బృదాం**

వనపర్తి జిల్లా జూన్ 17 తెలంగాణ పత్రిక: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకోవడంతో పాటు ఉచిత విద్య, స్కాలర్షిప్స్, పుస్తకాలు, ఇతర సౌకర్యాలు పొందాలని సూచిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు ప్రతీ రోజు వివిధ గ్రామాల్లో ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేస్తున్నారు. పెబ్బేరు మండలంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాఖాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ విద్యార్థుల అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శాఖాపూర్ పాఠశాలకు వెళ్లి జిహెచ్ఎం మల్లికార్జున్ ఆ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి ఆ పాఠశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థుల వివరాలు విద్యార్థుల టీసీల వివరాల గురించి వివరాలు తీసుకోవడం జరిగింది. ఆ పాఠశాలలో 11 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు పదవ తరగతిలో పాస్ కావడం జరిగింది. అందులో ఐదుగురు విద్యార్థులు తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ గ్రూపుల్లో చేరినట్లు కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, శాఖాపూర్ పాఠశాల విద్యార్థులు తమ



కళాశాలలో చేరిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం మల్లికార్జునుడు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు కృతజ్ఞత భావంతో పూల బొకేలను ఉపాధ్యాయులకు ఇస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఇంటర్ విద్యను కాపాడడంలో మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అక్కడ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు, సి.కృష్ణయ్య, ఇంగ్లీష్ లెక్చరర్ నవీన్ కుమార్, హిస్టరీ లెక్చరర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గైగొల్లపల్లి భూభారతి కార్యక్రమంలో పాల్గొన్న కూసుమంచి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కోరట్ల వీరన్న

(తెలంగాణ పత్రిక )జూన్17ఈరోజు కూసుమంచి మండలం గైగొల్లపల్లి గ్రామంలో భూ సమస్యలపైభూ సమస్యలపై భూభారతి గ్రామసభ నిర్వహించబడినది ఈ సభలో అధిక మొత్తంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గై గొల్లపల్లి గ్రామంలో చాలా సంవత్సరాల నుండి భూ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ రైతు బంధువు రాక సతమతమవుతున్నారు కావున అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు చేసి కృషి చేయాలని రెవెన్యూ సిబ్బందిని బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయినా కోరట్ల వీరన్న గారు మాట్లాడుతూ వారి సమస్యలను తక్షణమే పరిశీలించి రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశీలించాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది



# వీణవంక ఎస్సైని మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు..

వీణవంక ప్రతినిధి, జూన్ 17( తెలంగాణ పత్రిక). వీణవంక మండలానికి నూతన ఎస్సై గా విచ్చేసిన ఆవుల తిరుపతి ని , మంగళవారం వీణవంక బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, స్వీట్ తినిపిస్తూ,పూల గుచ్చాలు అందజేస్తూ, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ వార్డు సభ్యులు రెడ్డిరాజుల బిక్షపతి, గొడుగు రాజు, వేణు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ గుడి హుండీ చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్ట్

కామారెడ్డి ,జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని ఈ నెల 14వ తేదీ అర్ధరాత్రి 12:00 గంటల సమయంలో హాజీపూర్ తాండ గ్రామంలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడిలో ఉన్న హుండీ తాళం పగలగొట్టి డబ్బులు దొంగతనం చేసిన ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడినది. ఈ దర్యాప్తులో కీలక ఆధారంగా సీసీ కెమెరా ఫుటేజ్ పనిచేసింది. హాజీపూర్ తాండ గ్రామంలోని ఒక హెూటల్ వద్ద ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ను పరిశీలించగా,అనుమానితుడిని స్పష్టంగా గుర్తించగలిగారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా రాంపూర్ గ్రామానికి చెందిన గొడ్డండ్ల పొలు అనే వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడినట్టు నిర్ధారణ అయింది. అనంతరం ఎల్లారెడ్డి పోలీసులు రాంపూర్ గ్రామానికి వెళ్లి నిందితుడిని అతని నివాసంలో అదుపులోకి తీసుకొని స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా,నిందితుడు తన నేరాన్ని




ఒప్పుకున్నాడు. అతని వద్ద దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకొని,నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరుపరిచి రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బొజ్జ మహేష్ మాట్లాడుతూ ౹ "ఈ కేసు లో సీసీ కెమెరా కీలక ఆధారంగా పనిచేసింది. ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడం ద్వారా నేరాల గుర్తింపులో వేగంగా పురోగతి సాధించవచ్చు" అని తెలిపారు.

# మావోయిస్టులతో చర్చలు జరపాలి సిపిఐ (ఎం)..

సంగారెడ్డి జూన్ 17 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.,,.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య తెలిపారు. ఆయన సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మావోయిస్టుల పేరుతో ఆదివారం కూడా చంపుతున్నారని ఆరోపించారు. కాలేశ్వరం ఈ కాల్ రేసింగ్ పేరుతో ప్రజా సమస్యలు చర్చకు లేకుండా అధికార ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. మేమే పోలీసులను మాదే ప్రభుత్వము అని చర్చలు లేకుండా మావోయిస్టులను చంపడం నీరచరిత్ర కలిగినటువంటి ప్రభుత్వమవుతుందని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లి పాలన చేస్తున్నామని ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అడ్డంకులు తొలగిస్తే ఏ సమస్యలు ఉండయని ఆయన తెలిపారు.. దాడులకు ప్రతి దాడులు చేయడం నేరం కనుక మావోయిస్టులతో చర్చలు జరిపి వారితో సమరయంగా మాట్లాడి డిమాండ్లు ఏంటో తెలుసుకొని పరిష్కార మార్గం చూపాలని వీరయ్య తెలపడం జరిగినది.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో దర్బార్ నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీ. డి. వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండలం, జూన్, 17 (తెలంగాణ పత్రిక):యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం సిబ్బంది సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం మనం చేసే పనులను బట్టి మన విలువ పెరుగుతుంది సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు.యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.చిన్న చిన్న పొరపాట్లతో జీవితం నాశనం చేసుకోవద్దని అన్నారు.వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ పరంగా క్రమశిక్షణ చాలా ముఖ్యం, ఎవరు కూడా విధులకు చెప్పకుండా ఆబ్సెంట్/ గైర్హాజర్ కావద్దని సూచించారు వచ్చే జీతం లో కొన్ని డబ్బులు భవిష్యత్తు అవసరాల గురించి పొదుపు చేసుకోవాలని తెలిపారు, హోం గార్డ్ సిబ్బంది ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ ను కలగి ఉండాలని అన్నారు.సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, మనం చేసి పనులను బట్టి మన విలువ పెరుగుతుంది అన్ని అన్నారు.ప్రతి శుక్రవారం



సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే డైరెక్ట్ గా వచ్చి కలవాలన్నారు.క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.సిబ్బంది పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు, మీ పిల్లలకు మీరు ఆదర్శంగా ఉండాలన్నారు.తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్న, మరియు జాతీయ స్థాయిలో క్రీడాలలో రాణించే విదంగా కృషి చేస్తున్న సిబ్బందికి ఎస్పీ అభినందిచ్చారు.పోలీస్ శాఖ



లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. మహేందర్ ఏఆర్ డియస్పి. శ్రీ. రంగా నాయక్ ఆర్ ఐ లు. శ్రీ రామకృష్ణ శ్రీ శైలందర్ %వాదీ% ఇన్స్పెక్టర్ శ్రీ. సందీప్ రెడ్డి మరియు %ణజ=దీ% ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం






**- సిరిసిల్లలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు వెల్లడి**

సిరిసిల్ల టౌన్ జూన్ 17(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా నుంచి సిరిసిల్ల నేతన్న విగ్రహం వరకు జై బాబు జై భీమ్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మొగిలి సునీతా రావు పాల్గొన్నారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంపుదలకు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీతా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ రేషన్ షాపుల్లో కొనసాగుతుందని పేద ప్రజల కళ్ళల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తుందన్నారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. మహిళా సాధికారత లో భాగంగా ప్రతి మండలంలో స్వశక్తి సంఘాలకు ఎరువుల షాప్ తో పాటు ఒక రైసు మిల్లును కూడా కేటాయించడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో ప్రతి మహిళా సంఘానికి 10 లక్షల చొప్పున రుణాన్ని అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత ఇవ్వాలన్న లక్ష్యంతో వడ్ల కొనుగోలు కార్యక్రమాన్ని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, రోజా, సరిత, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ స్వరూప, ముసుకు పద్మ, రుక్మిణి, లహరి, హారిక, వనిత, రాజ్యలక్ష్మి, జ్యోతి, అన్ని మండలాల అధ్యక్షురాలు గ్రామ శాఖల అధ్యక్షురాలు, వార్డు అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్...

తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, జూన్ 17.వేములవాడ డిపో కి చెందిన (%ూ23ు% 0937) బస్సులో చందుర్తి మండలం రామారావు పల్లెకు చెందిన ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న ఫోన్ "ప్రైవేట్ డ్రైవర్ నరేష్" కండక్టర్ లక్ష్మణ్ తిరిగి అందించారు.చందుర్తి మండలం రామారావు పల్లె లో ప్రయాణికురాలు బస్సెక్కి వేములవాడ వెళ్ళింది.అయితే తన ఫోన్ ను బస్సులోనే పడిపోవడంతో ప్రయాణికురాలు వెంటనే అదే ఫోన్ కు కాల్ చేసింది. ఫోన్




మాట్లాడిన కండక్టర్ మీ ఫోన్ మా దగ్గరే ఉంది...మరో ట్రిప్ కి మీ ఊరికి వచ్చి మొబైల్ ఇస్తాం అని చెప్పి మొబైల్ అందించాడు. కండక్టర్, డ్రైవర్. ఖరీదైన మొబైల్ ను తిరిగి ప్రయాణికురాలికి ఇచ్చినందుకు కండక్టర్, డ్రైవర్ నిజాయతీని డిపో మేనేజర్ ప్రశంసించారు.

# పది లో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు సన్మానం

బోయినిపల్లి తెలంగాణ పత్రిక జూన్ 17 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక, వెంకట్రావుపల్లి, వర్ధవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత ఉపాధ్యాయులకు , విద్యార్థులకు మంగళవారం సన్మానం చేశారు. వెంకట్రావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తిరుపతి, ఉపాధ్యాయులను కొదురుపాక ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులను వరదవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాములు, ఉపాధ్యాయులను మరియు ఈ పాఠశాలలో మెరిట్ సాధించిన విద్యార్థులందరినీ చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, విశ్రాంతం మండల విద్యాధికారి చెన్న మాధవుని రామరాజు లక్ష్మి



దంపతులు మెమోంటో లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్మాణాధికారి వంగ గీత, మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ గీతా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుందని అందువల్ల పిల్లలు పరీక్షలలో 100% సాధించిన పాఠశాలలను అభినందించారు. అనంతరం మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు గాని పేర్కొన్నారు.

## మూతపడిన బడిని పునః ప్రారంభించిన విద్యాధికారిణి శోభారాణి..

వీణవంక ప్రతినిధి,జూన్ 17( తెలంగాణ పత్రిక). వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలోని గత సంవత్సరం మూతపడిన ఎంపియుపిఎస్ పాఠశాలను మండల విద్యాధికారిణి శోభారాణి ముఖ్యఅతిథిగా హాజరై , మంగళవారం పునః ప్రారంభించారు .ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత



పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం నాణ్యమైనటువంటి విద్యను అందిస్తున్నారు కాబట్టి తల్లిదండ్రులందరూ కూడా విద్యార్థులను తో పాఠశాలలోకి పంపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్ చారి,మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి ఉపాధ్యాయురాలు జ్యోతి,గ్రామ కార్యదర్శి, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**- రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17: వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 2,98,472మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించిన మొదటి రోజైన ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు జమ చేసిందని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వివరించారు. మొదటి రెండు రోజులలోనే మొత్తంగా జిల్లాలో 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# "ఒలింపిక్ డే రన్ " టి షర్టులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యం లో ఈ నెల 23 వ తేదీ అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా లో జరుగు ఒలింపిక్ డే రన్ టి షర్టులను జిల్లా కలెక్టరు జితేశ్ వి. పాటిల్ ఆవిష్కరించారు.ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఒలింపిక్ క్రీడలలో దేశం తరపున ఫల్గుని పతకం గెలుపొందడం క్రీడాకారుని అంతిమ లక్యం అని అటువంటి ఒలింపిక్ క్రీడల ప్రధాన్యతను ఒలింపిక్ డే రన్ నిర్వహణ ద్వరా జిల్లా లో బాలబాలికలను క్రీడల వైపు ప్రోత్సహించాలని నిర్వాహుకులను కొరారు . ఈ సందర్భముగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ ఎస్.కె.సాబీర్ పాషా మాట్లడుతూ ఈ రన్ 18 వ తేదీ పాల్వంచ ,స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నుండి కొత్తగుడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒలింపిక్ క్రీడాజ్యోతి ని వెలిగించి "ఒలింపిక్ డే రన్ "ప్రారంబిస్తాని 19 వ తేది అస్వరావుపేట ,20 వ తేది బద్రాచలం ,21 వ తేదీ మణుగురు ,22 వ తేది ఇల్లేందు ,23 వ తేదీ కొత్తగుడెం లో ముగిస్తుందని తెలిపారు.జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి




మాట్లడుతూ ఈ ఒలింపిక్ రన్ నిర్వహణలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రములో జిల్లా ఒలింపిక్ డే రన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై .వెంకటేశ్వర్లు ,చైర్మన్ కె.మహిధర్ , కరాటే ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీదర్ ,జాయంట్ సెక్రటరి పి .నాగేందర్ ,జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంజులాల్ ,కార్యదర్శి నాగలక్ష్మి ,జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి వాసిరెడ్డి నరేశ్, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్విని పాల్గున్నారు.

# ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల మధ్య ఎమ్మెల్యే జన్మ దిన వేడుకలు.

కోదాడ : జూన్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిది) కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ద్వేయంగా ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల సంఘం రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్, నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాస్ అన్నారు . మంగళవారం కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల మధ్య ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నిధులను నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని



ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా దివ్యాంగులకు పండ్లు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు అల్లి వీరబాబు, ముని మట్టయ్య సాగర్ల నాగేశ్వరరావు, చిలక రమేష్ ,లక్ష్మయ్య ,వేముల సురేష్, నర్సింగరావు, సత్యనారాయణ ,కే రామారావు, నాయని మల్లయ్య, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్తు ...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే, బాలిక విద్య %–% కార్యక్రమం మంగళవారం రాజపేట మండలంలోని కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.విభిన్న దివ్యాంగులను,బాలికలను గుర్తించడం వారిని పాఠశాలలో చేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని,రాజ్యాంగం ప్రకారం ప్రతి విద్యార్థికి చదివే హక్కు ఉందని చదవాల్సిన అవసరం అందరికీ ఉందని,సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యాలున్న దివ్యాంగులను ఒకే పాఠశాలలో చేర్చి, సమాజంలో సమగ్రంగా ఏకీభవించేలా తీర్చిదిద్దాలని,ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ద్వారా మాత్రమే వారు సాధారణ సమాజంతో సర్దుబాటు చేసుకోగలరని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి తెలిపారు. దివ్యాంగులు మనలో భాగమని సమానమైన విద్యా అవకాశాలు కల్పించాలని మనలో ఒకరిగా గుర్తించాలని రోజువారితో కొంత సమయమైనా గడపాలని వారి వారి స్థాయిలకు తగ్గట్టుగా మాట్లాడించాలని వారితో స్నేహభావంతో ఉండాలని తోటి విద్యార్థులను మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను,తల్లిదండ్రులు కూడా దివ్యాంగుల పట్ల వివక్షత వహించరాదని వారికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని రాజాపేట మండలం విద్యాధికారి చందా రమేష్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవలసిందిగా దివ్యాంగులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ప్రభుత్వం వారు కల్పిస్తున్న ప్రత్యేక అవసరాలు గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకోవాలని



దానిలో భాగంగా కుర్రారం పాఠశాల కు కేటాయించబడిన శివరాజు యొక్క సేవలు అద్వితీయమని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కోటి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నియమించబడిన ఉపాధ్యాయుడు శివరాజు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరిస్తూ ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వనరుల గదిలో దివ్యాంగులకు బోధించడం జరుగుతుందని,ప్రత్యేక బోధనోపకరణములను ఉపయోగించి పాఠ్యాంశములను వివరించడం జరుగుతుందని,విద్యాభివృద్ధిని వ్యక్తిగత అభివృద్ధిని జ్ఞానాభివృద్ధిని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని,దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయం అందించడం జరుగుతుందని,రీడర్ అలవెన్సులు ఎస్కార్ట్ అలవెన్సులు,రవాణా



ఖర్చులు, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ,బిహేవిరల్ మోడిఫికేషన్ థెరపీ,సెన్సరీ ఇంటిగ్రేషన్ తెరపి,సోషల్ ఎమోషనల్ డెవలప్మెంట్,పరీక్షలలో సహాయకుల ను ఏర్పాటు చేసి పరీక్షలు రాయించడం,పరీక్షలలో ఉత్తీర్ణత మార్కులను తగ్గించడం,ప్రత్యేక స్కాలర్షిప్లు పొందేలా ప్రోత్సహించడం,జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి ప్రత్యేక క్రీడా పోటీలకు ప్రోత్సహించడం, ప్రత్యేక వ్యక్తిగత విద్యా ప్రణాళికను రూపొందించడం,సహాయ ఉపకరణాలను ఉచితముగా అందించడం,విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులకు గైడ్ అండ్ కౌన్సిలింగ్ నిర్వహించడం,స్థాయిని బట్టి ఒకేషనల్ విద్య వైపు ప్రోత్సహించడం మొదలైన ఎన్నో ప్రత్యేక సదుపాయాలు గలవని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దోకమకొండ మండలంలోని గ్రామ సంఘం పదాధికారులకు శిక్షణ



కామారెడ్డి ,జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మహిళా సమాఖ్య పరిధిలోని గ్రామ సంఘం పదాధికారులకు మంగళవారం దోమకొండ ఐకెపి కార్యాలయం నందు జిల్లా సీఆర్పీలు శిక్షణ ఇవ్వడం జరిగినది శిక్షణలో పదాధికారుల విధులు, బాధ్యతలు, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, సంఘ సమావేశాలు, పుస్తక నిర్వహణ, జీవనోపాదుల పెంపుదల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి నీ జ్యోతి ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ హాజరై శిక్షణ అనంతరం మండలంలోని మహిళా సంఘాల బలోపేతానికి సభ్య కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేయాలని తెలపడం జరిగినది. ఈ శిక్షణలో ఏపిఎం రాజు, సిసిలు, గ్రామ సంఘం పదాధికారులు పాల్గొనడం జరిగినది.

## భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జూన్ 17 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మార్కెట్ యార్డులో మంగళవారం 18 గ్రామ పంచాయతీలకు 290 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు పేదలకు ఇంద్రమ్మ ఇల్లు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు జిల్లా కలెక్టర్ టిఎస్. చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేశారు ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు చదివినయోగం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఎస్సీ. ఎస్టీ. ప్రతి ఒక్కరికి అదనంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చెప్పారు వెంకటాపురం మండలంలో మొత్తం 290 ఇండ్లు మంజూరు అయ్యాయి రెండో విడత ప్రతి ఒక్క పేదలకు ఇల్లు వస్తాయని ఎవరు కూడా ఇందిరమ్మ ఇల్లు రాలేదని అధైర్య పడవద్దుఅని కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుంది విడతలవారీగా లబ్దదారులకు ఇల్లు వస్తాయంటూ ఎమ్మెల్యే తెల్ల%శీ%వెంకటరావు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ . ఇందిరమ్మ ఇండ్లు కోసం చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వేణుగోపాల్ ఏ పి ఎం . ఎంపీడీవో. పంచాయతీ కార్యదర్శిలు. హౌసింగ్ ఫీడ్ సూర్యనారాయణ. మండల ప్రత్యేక అధికారి. ప్రజా ప్రతినిధులు మండల అధికారులు లబిదారులు దలుతులు పాల్గొన్నారు.



# అమ్మ మాట - అంగన్వాడి బాట

- **అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి**
- **చిన్నారులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగుల పంపిణీ**
- **కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)పాల్వంచ : పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట %–% అంగన్వాడి బాట" కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి , మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు.తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు




అని,అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల మరియు దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా 11 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ...

- **రాజ్యాంగాన్ని కాపాడే పార్టీ బిజెపి పార్టీ, రాజ్యాంగాన్ని కాలరాసే పార్టీ కాంగ్రెస్.**
- **బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 16.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా 11 ఏళు పూర్తి చేసుకున్న. సందర్భంగా భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ అమృతకాలం అనే కార్యక్రమం.కార్యశాల వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ మండల కన్వీనర్ లోడే లింగస్వామి అధ్యక్షతన స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరై.వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పరిపాలన గ్రామాలు, సుభిక్షంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోటి అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయని, రైతులకు, మహిళలకు , అనేక రకాల కుల వృత్తుల వారికి మోదీ సంక్షేమ ఫలాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేతలు ఏమాత్రం చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని అందుకుగాను కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని.కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు రోజువారి కార్యక్రమ ప్రణాళికలు తయారు చేసుకొని ప్రజల్లోకి మోదీ సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లాలని. కార్యకర్తలకు తెలియజేశారు. గుర్నాథ్ పల్లి. మొగిలిపాక. గ్రామాల నుండి బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ ఎన్ రెడ్డి, వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ ఏల చంద్రశేఖర్,జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ, బంధారపు రాములు కందుల తానేష, మందుల లక్ష్మి, బొడిగె ఆనంద్, బ చ్చు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి,రేగూరి అమరేందర్, వికసితు భారత్ మండల కో కన్వీనర్




మందడి రంజిత్ రెడ్డి, గంగాధర్ దయాకర్, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, వివిధ మోర్చాల అధ్యక్షులు చిన్నం అంజమ్మ, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, మీసాల స్వామి,ఎర్రబోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రాధారం మల్లేష్, చెరుకదానయ, రేగు శ్రీధర్, పోల్ నాగయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కన్నతల్లి నీ బస్టాండ్లో వదిలేసిన కసాయి కొడుకు.

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 17: కుటుంబాలు ఛిద్రమయ్యాయి. ప్రేమలు దూరమయ్యాయి. అంతా కపట ప్రేమలు మాత్రమే మిగులున్నాయి. కన్న తల్లి దండ్రులను కూడా పట్టించుకోని అనేక మంది ప్రబుద్ధులు నేటి రోజుల్లో ఎంతో మంది ఉన్నారు. ఆస్తుల కోసం వారిని చూసే వారు తప్పించి ప్రేమగా తమను పెంచి పెద్ద చేసిన వారిని మాత్రం వృద్ధాప్యంలో వదిలేస్తున్నారు. కసాయి కొడుకు నవమాసాలు మోసీ కనిపెంచిన తల్లిని నిర్ధాక్షిణ్యంగా వదిలివెళ్లాడో కసాయి కొడుకు. అనారోగ్యం పాలైన కన్నతల్లిని ఆస్పత్రిలో చేర్పిస్తానని తీసుకొచ్చి అనాధను చేసిన కొడుకు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పార్వతమ్మ అనే వృద్ధురాలిని తన కొడుకు భాస్కర్ ఆత్మకూరు బస్టాండ్ లో వదలి వెళ్ళాడు. హైదరాబాద్ కు ఆసుపత్రికి తీసుకెళుతానని మాయమాటలు చెప్పి వనపర్తి నుడి వచ్చే ఆత్మకూరు బస్సులో ఎక్కించుకొని ఆత్మకూరు లో వదలి వెల్లడాని పార్వతమ్మ పోలీసులకు తెలిపింది. నడవడానికి కూడా చేత కానీ పార్వతమ్మ ను స్థానిక పోలీసులు చేరదీసి వివరాలు కనుక్కుని కొడుకు కు ఫోన్ చేస్తే అక్కడ వున్నాను ఇక్కడ ఉన్నానని దంకి ఇస్తున్నాడని పోలీసులు తెలిపారు..



చలికి వణుక్కుంటు వానకు తడుస్తూ ఆమె పడుతున్న బాధను స్థానికులకు ఆగ్రహం పుట్టిస్తుంది.

# అమ్మ మాట అంగన్వాడి బాట

కొడిమ్యాల జూన్ 17. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం హిమ్మత్రావుపేట గ్రామంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్యాల ప్రాజెక్టు ఏ సి డి పి ఓ అరవింద మేడం కార్యక్రమానికి విచ్చేసిన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ గృహ సందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలిపారు.సున్నా నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో మెదడు అభివృద్ధి చాలా వేగంగా 90% జరుగుతుందని కాబట్టి అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా పంపించాలని మరియు నూతన విద్యా విధానం లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో సిలబస్ తో కూడిన విద్యను అందించబడుతుంది ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడిన ప్రీస్కూల్ మెటీరియల్ మరియు అంగన్వాడీ టీచర్స్ తయారుచేసిన వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన టిఎల్ఎం ను ఉపయోగిస్తూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుంది అందుకని అందరు కూడా అంగన్వాడీ కేంద్రానికి పిల్లల్ని పంపించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిమ్మత్రావుపేట మాజీ సర్పంచ్ కృష్ణారావు తల్లులను ఉద్దేశించి అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యతో పాటుగా మంచి



పోషక ఆహారం అందించబడుతుందని పిల్లలు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల పిల్లలలో అభివృద్ధి కుంటు పడకుండా ఉంటుందని ప్రతి నెల పిల్లల విడుదల పర్యవేక్షణ చేయడంలో పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించడం జరుగుతుందని కాబట్టి అంగన్వాడీలో లభించే పోషకాహారాన్ని అందరు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొడిమ్యాల సెక్టార్ సూపర్వైజర్ ఉమా చైల్డ్ మ్యారేజ్ కోఆర్డినేటర్ లహరి హిమ్మత్రావుపేట కార్యదర్శి భార్గవి రామ్ సాగర్ పీహెచ్సీ ఎంఎల్ హెచ్ పి నవనీత అంగన్వాడీ టీచర్స్ రాజమణి సుశీల పుష్ప మౌనిక కనకమ్మ ఏఎన్ఎం రాజశ్రీ ఆశ కార్యకర్తలు అంగన్వాడి హెల్పర్స్ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నీకెంత...? నాకెంత..?..

## రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఈ ఓ కి ఘన సన్మానం



వేములవాడ, జూన్,17, తెలంగాణ పత్రిక.ఇటీవల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ కు నూతనంగా ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి రాధా బాయి ని ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యం లో ఉద్యోగులందరూ కలిసి కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.అర్చక ఉద్యోగుల బృందం ఈ ఓ కి వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, మినిస్టీరియల్ సిబ్బంది నూతన ఈ ఓ కి పుష్ప గుచ్చం అందజేశారు.ఇట్టి కార్యక్రమం లో వివిధ క్యాడర్ లకు చెందిన ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**- సమాచారం ఇచ్చిన నో రెస్పాండ్**
**- మమ్మల్ని ఆపేది లేదంటూ రెచ్చిపోతున్న మట్టి డాన్**
**- సామాన్యుడికి మాత్రం నో పర్మిషన్**
**- దళారులకు ఐతే ఫుల్ పర్మిషన్**
**- పాత్రికేయులపై దురుసు ప్రవర్తన**
**- ఏమి చేయలేవు అంటూ ఛాలెంజులు**

అశ్వరావుపేట జూన్ 17 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో మట్టి మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతుంది, మమ్మల్ని ఏమి చేయలేరంటూ చాలెంజ్లు విసురుతుంది, మట్టి దళారులకు సైతం రెవిన్యూ శాఖ, పోలీసు శాఖ పూర్తి మద్దతు తెలుపుతున్న తరుణం స్పష్టంగా అర్థమవుతున్న వైనం నారవారిగూడెంలో వెలుగులోకి వస్తుంది, ఏమి జరుగుతుంది అన్ని ప్రశ్నించిన పాత్రికేయుల పైన విరుచుకుపడుతున్న తరుణం చర్చనీయాంశంగా మారింది, రెవిన్యూ అధికారులు సైతం ముడుపులు అందాయే అన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి, సమాచారం ఇచ్చిన స్పందించకపోవడంతో వేరే పనుల్లో నిమగ్నమై ఉన్నామని నిర్లక్ష్యపు సమాధానాన్ని ఇస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు తీరు స్థానికుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది, కనీస బాధ్యతతో స్పందించని పోలీసు శాఖకు సైతం ఎంతెంత ముడుపులు పుట్టాయో అన్న చర్చలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి, ఏమి జరిగినా అధికారులు స్పందించరు అన్న లక్ష్యంతో మట్టి మాఫియా దళారులు ఇదే చనువుగా తీసుకొని ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పును సుమారు వెయ్యి రూపాయలు చొప్పున అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్న తరుణం అశ్వరావుపేట మండలంలో సామాన్య పరిస్థితి అయిపోయింది, సామాన్యుడు ఇల్లు కట్టాలనుకుంటే రెవిన్యూ అధికారులు సామాన్యుడికి ఇవ్వని అనుమతులు మట్టితో వ్యాపారం చేసే వ్యాపారులకు ఎందుకు ఎలా అనుమతులు ఇస్తున్నారు అంటూ మండిపాటుకు గురవుతున్నారు. మునుముందు సామాన్యుడు ఇల్లు కట్టాలంటే అనుమతుల తోటి సతమతం చేస్తున్న రెవెన్యూ అధికారులు వేధిస్తున్న తీరు సామాన్యుల గుండెల్లో గుబులు రేగుతుందిస్థానికంగా ఉన్న పోలీస్ శాఖ గాని రెవిన్యూ శాఖలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కానీ మట్టి మాఫియా పై మౌనం వహిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు గుసగుసలాడుతున్నారు, అధికారుల సైతం ముడుపులు మడితేనే స్పందన లేకుండా ఉన్నారని పలువురు చెవులు కోరుక్కుంటూన్నారు, దళారులు మాత్రం ఆగేదే లేదు ఆపేదే లేదన్న తరుణంలో రెచ్చిపోతుంటే, వారు నడిపే వాహనాల వేగం సైతం ప్రజల గుండెల్లో గుబులు పుడుతుంది, రహదారి గుండ ప్రయాణించే సహా ప్రయాణికులు సైతం వారి వాహనాల వేగానికి వారి ఓవర్ లోడ్ కు బెంబేలెత్తిపోతున్నారు, ఇదంతా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులపై మండల వాసులు ఆగ్రహానికి గురవుతున్నారు,



కొందరైతే అనుమతులు ఒకటి ఉంటే మరో కార్యకలాపాలు చేసుకుంటూ సామాన్యుల నుంచి డబ్బులు గుంజటం లక్ష్యంగా పెట్టుకొని నిత్యం మట్టి దందాలో మునిగితేలుతున్న మహానులు ఎందరో, పర్మిషన్ ఇచ్చారంటూ విచ్చలవిడిగా రహదారులను వెంట ప్రయాణించే ప్రయాణికులను పాదాచారులను భయభ్రాంతులను గురి చేయటం ఎంతవరకు సమంజసం కాదని స్థానిక మండల ప్రజలు తీవ్ర అగ్రహానికి గురవుతున్నారు, అనుమతుల మాటేమో గాని వారి వేగానికి మా ప్రాణాలు పోయేలా ఉన్నాయంటూ పాదాచార్యులు వాపోతున్నారు, ఎలాంటి ప్రమాదాలు జరగకముందే నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేసే వారిపై, అక్రమ మట్టి దందా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ చైర్మన్





తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 16. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భుఖ్య భీమా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రైతుల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు అంతేకాకుండా రైతులను రాజును చేయాలనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అనంతరం మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని సందర్భంగా తెలియజేశారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం కూడా పూర్తి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరన్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి ప్రజల్లో సంతోషాన్ని చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి నాయకులు కాసుల వెంకన్న గౌడ్ ఉక్కుర్తి స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పండిన పంటలను ఇతర ప్రాంతాలకు ట్రాన్స్పోర్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగిన మొదటి డిఎల్ఈపిసి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అధికారుల అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి క్వాలిటీ గల బియ్యం, మొక్కజొన్న మరియు సోయాబీన్ పంటలు పండుతున్నాయని వీటిని సరైన రీతిలో మార్కెటింగ్ మరియు ఎక్స్పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని, రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. జిల్లా పరిశ్రమలశాఖ అధికారుల సలహాలు తీసుకొని జిల్లాలోని వ్యాపారులు, మిల్లర్లు హైదరాబాదులోనీ కామర్స్ అండ్ ఎక్స్పోర్ట్ శాఖ వారితో సంప్రదించి జిల్లా నుంచి మంచి క్వాలిటీ గల రైస్, మొక్కజొన్నలు, సోయాబీన్ ఎక్స్పోర్ట్ చేయాలని సూచించారు. జిల్లా నుండి నాణ్యమైన ఉత్పత్తులు ఎక్స్పోర్ట్ అయ్యేలా పరిశ్రమల శాఖ అధికారులు ప్రత్యేకంగా




పర్యవేక్షించాలని జీఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా మహిళా సమైక్య ద్వారా ఒక రైస్ మిల్లును ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ కామర్స్ %డ% ఇండస్ట్రీస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్




శైలజ, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఎల్డిఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమణ, రైస్ మిల్లర్లు, వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.!

**- మెటీరియల్స్ ఫీజుల పేరుతో ప్రైవేట్ పాఠశాలల నిలువు దోపిడి..!**
**- ప్రవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు.**
**- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చేశాయని మెటీరియల్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని ఆరోపిస్తూ మంగళవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూమెటీరియల్స్ పేరిట అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.హుస్నాబాద్ పట్టణంలో ప్రైవేట్ స్కూలులో పుస్తకాలు, టైబెల్టు, డ్రెస్సులు పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అదిక మొత్తంలో డబ్బులు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థుల



తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని, హుస్నాబాద్ లో ఒక కార్పొరేట్ పాఠశాల రెండవ తరగతి చదువుకునే విద్యార్థికి పాఠశాలలో ఐదు వేలు వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తెలపడం జరిగిందని. అదేవిధంగా పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఇదే రకంగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అరోపణలు ఉన్నాయని, కొనుగోలు చేసిన పుస్తకాలకు మరియు వివిధ మెటీరియల్ కు బిల్లులు కూడా ఇవ్వడం లేదని,విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడ మేము నిజం చెబితే మా పిల్లలను ఇబ్బంది పెడతారని మాట్లాడలేని పరిస్థితి స్పష్టంగా కనబడుతుందని అరోపిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో మండల



విద్యాధికారికి బుక్ స్టాల్ లో నిలువ చేసిన వివిధ పాఠశాలల పుస్తకాలను, మెటీరియల్ తనిఖీ చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అధిక ఫీజుల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపులను రద్దు చేయాలని జిల్లా,మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా నాయకులు ఎలుగందుల శంకర్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు గొర్ల సాంబరాజు, మొగిలి పాక శ్రీనివాస్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి ఆరు వేలు జమ


**- సారంగాపూర్ మండల వ్యవసాయ అధికారి, ప్రదీప్ రెడ్డి**

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) జూన్ 17రైతు భరోసా వానకాలం 2025 -2026 కు గాను రాష్ట్ర ప్రభుత్వం 16/06/2025 నుంచి రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి ఆరు వేల చొప్పున వేయడం జరుగుతుంది.సారంగాపూర్ మండలానికి సంబంధించి ఇప్పటి వరకు సారంగాపూర్ క్లస్టర్ నందు 2421 రైతులకు గాను 20134866/- రూపాయలు, కోనాపూర్ క్లస్టర్ నందు 3421 మంది రైతులకు గాను 21300732/- రూపాయలు, ఖాతాలో జమ చేయడం జరిగింది.సారంగాపూర్ మండలం మొత్తానికి 6240 రైతులకు 41435598/- రూపాయలు రైతు భరోసా జమకావడం జరిగింది.

## పైరవీకార్ల దరఖాస్తులే పరిష్కారం! సామాన్యుల దరఖాస్తులకు ముప్పు తిప్పలు?

**-మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబుపై ఫిర్యాదు**

వనపర్తి జిల్లా జూన్ 17 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మున్సిపాలిటీ లోని మేనేజర్ గణేష్ బాబు పై చర్యలు తీసుకోవాలని పెబ్బేరుకు చెందిన బాధితుడు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జనన ధ్రువీకరణ పత్రం కొరకు వచ్చిన ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నాడని తెలిపారు. జనన ధ్రువ పత్రం కోసం దరఖాస్తు చేసుకొని రోజులు గడుస్తున్న పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బాధితులను దూషిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చెప్పినా కూడా ఎవ్వరికీ చెపుకుంటావో చేపుకో అని బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. పెబ్బేరు ప్రజలకు మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబుతో అవసరం పడితే చుక్కలు చూపిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ లో ఉన్న సిబ్బంది కూడా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ప్రజలకు ముప్పు తిప్పలు పెడుతున్నారు. చదువుకున్న తల్లిదండ్రులకే ఇలాంటి తిప్పలైతే ఏమి తెలియని అమాయకులను ఎన్ని ముప్పు తిప్పలు పెడుతున్నారో ఒకసారి ఆలోచించాలని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ మేనేజర్ పై వనపర్తి జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. పైరవికారులకు తొందరగా పనులు చేసుకుంటూ ప్రజలకు సహకరించకపోవడంతో ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆయనపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని పెబ్బేరు ప్రజలుగా కోరుతున్నారు.



# ఇబ్రహీంపట్నం మండల భవిత కేంద్రంలో బడిబాట కార్యక్రమం





### -దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల అవగాహన సదస్సు
### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి హీర్య నాయక్

ఇబ్రహీంపట్నం జూన్ 17 ( తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండలం భవిత కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల అవగాహన సదస్సు కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హీర్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము దివ్యాంగ పిల్లల కొరకు భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా అన్ని రకాల వసతులతోని ఉచిత విద్య,భోజనం,పిల్లలకు రవాణా ఖర్చులు,ప్రతి సోమవారము విజయోథెరపీ క్యాంపు,ఉపకరణాల గుర్తింపు పంపిణీ శిబిరాలు,సదరం పై అవగాహన శిబిరాలు వంటి సేవలు అందించబడతాయి అన్నారు.కావున తల్లిదండ్రులు పిల్లలకు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.దివ్యాంగుల పిల్లలు భగవంతుడు తో సమానమని తెలిపారు.దివ్యాంగ పిల్లలను ప్రోత్సహించినట్లయితే వారు మంచి ప్రతిభ చూపిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.దివ్యాంగులు అయినప్పటికీ ఎంతోమంది గొప్ప రాజకీయ నాయకులు శాస్త్రవేత్తలు న్యాయవాదులుగా ఇంజనీర్లుగా గొప్ప గొప్ప స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.కావున దివ్యాంగులను తక్కువ చూపు చూడకుండా బాగా ప్రోత్సహించాలని వీరి పట్ల తల్లిదండ్రులతోపాటు సమాజం యొక్క బాధ్యత కూడా ఎంతో ఆవశకమని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో దండు మైలారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,పి ఆర్ టి యు టీఎస్ మండల అధ్యక్షులు డాక్టర్ పరమేష్,యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,యుటిఎఫ్ మండల అధ్యక్షులు కిరణ్,ప్రత్యేక ఉపాధ్యాయుడు రమేష్,ఎంఆర్సి స్టాప్ శేషు,సంపత్,అశోక్,అమీనా,బుచ్చప్ప దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల వాహనాలను తనిఖీ చేయాలి

### - బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 17 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు కళాశాలల బస్సులను తనిఖీ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వనపర్తిలో రోడ్డు రవాణా అధికారి మానస కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవర శివ మాట్లాడుతూ జిల్లాలోని విద్యాసంస్థల వాహనాలు ఎలాంటి ఫిట్ నెస్, ఇన్సూరెన్స్ సంబంధిత ధృవపత్రాలు లేకుండా ఎదేచ్ఛగా తిరుగుతున్నాయని, కొన్ని విద్యాసంస్థలు సీటింగ్ పరిమితికి మించి విద్యార్థినీ విద్యార్థులను ఎక్కించుకొని దొంగచాటుగా నడుపుతున్నారన్నారు. కాలం చెల్లిన వాహనాలే కాకుండా కొంతమంది డ్రైవర్లకు సరైన నైపుణ్యత కూడా లేదని, ఇటీవల పెద్దమందడి రూట్లో డ్రైవర్ లైసెన్స్ లేకుండా మద్యం సేవించి వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమయ్యారని పేర్కొన్నారు. కావున జిల్లా రవాణాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలల వాహనాల ఫిట్ నెస్, ఒరిజినల్ ఇన్సూరెన్స్ పత్రాలను, డ్రైవర్ల లైసెన్స్ లను తనిఖీ చేసి, కాలం చెల్లిన వాహనాలకు పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళుతున్న చైతన్య సీనియర్ సిస్టంట్ ను సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికిన, అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )జూన్ 17 మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశనికి హాజరైన అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ గారు బదిలీ పై వెళుతున్న చైతన్య సీనియర్ సిస్టంట్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ గా విధులు నిర్వహించి, సుదీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా అంచలంచలుగా ఎదుగుతూ.. సీనియర్ సిస్టంట్ గా పదోన్నతి పొందడం అభినందననీయమని, పదోన్నతితో భాధ్యత మరింత పెరుగుతుందని గుర్తు చేస్తూ.. బదిలీ పై వెళుతున్న సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలను అందించాలని కొరకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీసు సూపరిటెండెంట్స్ అశోక్, వెంకటేశం, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వలన,దుర్గంధ వాసనలో లక్ష్మీ నగర్ వాసులు..

### - ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు..
### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 17, (తెలంగాణ పత్రిక)మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడం వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు విజ్ఞప్తి చేయగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, బీజేపీ నాయకులు ,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మాణిక్ రావు, గణేష్, విజయేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివారెడ్డి,రాము,పాపయ్య, మొదలవారు పాల్గొన్నారు..

# ఇరాన్ పై ఇజ్రాయిల్ సాగిస్తున్న భీకర దాడులకులిసిపిఐ (ఎం-ఎల్) ఖండన

### - తన చేతిలోని ఒక రాయి లాగా ఇజ్రాయిల్ ను వినియోగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం

నర్సంపేట జూన్ 17 తెలంగాణ పత్రిక యుద్ధము - శాంతి గురించి కమ్యూనిస్టుల భావన మనందరికీ తెలిసిందే. యుద్ధం అనేది దోపిడీ వ్యవస్థల అనివార్య పరిణామమని, ఆధునిక యుద్ధాలకు సామ్రాజ్యవాద వ్యవస్థయే మూలం అనే లెనిన్ ఆలోచనలోని సంపూర్ణ ఖచ్చితత్వాన్ని మనం విశ్వసిస్తాం.సామ్రాజ్యవాద వ్యవస్థ, దోపిడీ వర్గాలు అంతం కానంతవరకు,ఏదో ఒక రూపంలో యుద్ధాలు సంభవిస్తూనే ఉంటాయి. గత యుద్ధాలు మిగిల్చిన విధ్వంసకర అనుభవాలు ప్రజల మనసులలో ఈనాటికీ తాజాగా ఉన్నాయి. ఇరాన్ పై బాంబు దాడిని ఎలా చూడాలి? అది అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం కాదా?జూన్ 13వ తేదీన ఇజ్రాయిల్ పకడ్బందీగా లక్ష్యాలను ఎంచుకొని సాగించిన గగనతల,క్షిపణి దాడులలో ఇరాన్ సైనికాధికారులు, అణు శాస్త్రవేత్తలు, వందలాది మంది పౌరులు మరణించారు. ఇరాన్ అణు కార్యక్రమం సాకుతో ఈ దాడి సాగించారు. అయితే విశాల ప్రాంతాల్లో అమెరికా సామ్రాజ్యవాద పథకాలను రుద్దటమే, దీని అసలైన ఉద్దేశం. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ లోనూ, మరింత ప్రమాదకర విధ్వంసాన్ని కొనసాగించేందుకు ఇజ్రాయిల్ ప్రభుత్వం,ఈ పరిస్థితిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. పొంచి ఉన్న ఈ యుద్ధాన్ని నిలువరించేందుకు ప్రపంచ వ్యాపిత దేశాలు న్యాయమైన,నిజాయితీతో కూడిన వైఖరులను చేపట్టాలి. అయితే, ప్రపంచంలో సామ్రాజ్యవాద వ్యవస్థ కొనసాగినంత కాలం, సామ్రాజ్యవాదులు ఈ యుద్ధాలను కొనసాగిస్తూ, వాటిని రగిలిస్తూనే ఉంటారనేది అనివార్యం.పశ్చిమాసియాలోఅమెరికా సృష్టించిన,ఆధునిక యుద్ధ సామాగ్రితో కూడిన దేశం ఇజ్రాయిల్ అని, అమెరికా ద్వారా అందుతున్న మద్దతుతో ఒక ట్రబుల్ మేకర్ గా పెరుగుతోందని ప్రపంచవ్యాప్త ప్రజానీకం గుర్తిస్తున్నారు. ఈ ట్రబుల్ మేకర్, పాలస్తీనా ప్రజానీకంపై జాతి హనన హత్యాకాండకు పాల్పడుతూ, దుర్భర ఆకలికి గురిచేసి వారి ప్రాణాలు బలిగొనడమే గాక,లెబనాన్, సిరియా, యెమన్ ల పైన బాంబుదాడులు సాగిస్తోంది. అది ఇప్పుడు ఇరాన్ పైకి తన దాడులను విస్తరించింది.సైనికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అమెరికా,యూరోపియన్ యూనియన్లు దానికి మద్దతుగా ఉన్నాయి. పశ్చిమాసియాలో తాను సృష్టించి, పెంచి పోషించిన ఇజ్రాయిల్ కు, ఈనాడు అమెరికా సైనికంగా, ఆర్థికంగా, అన్ని విధాలా మద్దతును అందించి దానిని ఒక ట్రబుల్ మేకర్ గా పెంపొందించింది. అందుతున్న నివేదికల ప్రకారం,గాజాపై యుద్ధం ప్రారంభమైన నాటినుండి అమెరికా ఇజ్రాయిల్ కు అందించిన 17.9 బిలియన్ డాలర్ల సహాయం, మునుపెన్నటికంటే అత్యధిక సాంవత్సరిక మొత్తంగా ఉంది. గైడెడ్ క్షిపణులు, ఫిరంగి గుండ్లు, అధునాతన యుద్ధ వ్యవస్థలతో సహా... ఆయుధాలతో కూడిన ఓడలను దండయాత్రల కోసం అమెరికా ఇజ్రాయిల్ కు పంపుతున్నది. ఇజ్రాయిల్ యొక్క రక్షణ కవచం (ఐరన్ డోమ్), డేవిడ్స్ స్లింగ్ క్షిపణి యుద్ధ వ్యవస్థలకు మద్దతు కూడా దీనిలో కలగలిసే ఉంది.పాలస్తీనా ఉనికిని తుడిచి పెట్టే లక్ష్యంతో అమెరికా,దశాబ్దాల కాలంగా ఘర్షణలను ప్రేరేపిస్తూ, వేలాది జాతి విధ్వంసక యుద్ధాలను అమలు చేస్తోంది.ముందస్తుగా ఆక్రమణకు గురైన తమ భూమిని రక్షించుకునేందుకు పాలస్తీనా ప్రజానీకం యుద్ధంలోకి లాగబడ్డారు. తమను తాము కాపాడుకునేందుకు వారు స్థావరాలను ఏర్పాటు చేసుకొని, యుద్ధ సామాగ్రిని సమీకరించుకుంటున్నారు.తమపై బలవంతంగా రుద్దబడిన ప్రతి యుద్ధంలోనూ వారు దేశభక్తియుతంగా పోరాడుతున్నారు. ఈ విషయంలో శాంతి కొరకు ఐక్యరాజ్యసమితి చేసిన ఏ నిర్ణయాలనూ ఇజ్రాయిల్ అమలు చేయలేదు. యుద్ధ విరమణ గురించిన అమెరికా నాటకీయ ప్రకటనలు ఒక ప్రహసనం అని ఇది వెల్లడి చేస్తోంది.ఎవరి పోరాటం న్యాయమైనది,ఎవరి పోరాటం అసమంజసమైనదనే చర్చలు ప్రపంచవ్యాప్తంగా దేశాల నడుమ,ప్రజల నడుమ ఎల్లప్పుడూ జరుగుతుంటాయి. తమ స్వాతంత్ర్యం కోసం పాలస్తీనా ప్రజలు సాగించే పోరాటం న్యాయమైనది. పాలస్తీనా ఉనికినే ధ్వంసం చేసే యుద్ధం అసమంజసమైనది. తమ మాతృభూమి రక్షణ కొరకు,స్వాతంత్ర్యం,సార్వభౌమత్వాల కొరకు పాలస్తీనీయులు సాగిస్తున్న పోరాటం న్యాయమైనది.అన్ని రకాల యుద్ధాలూ నిర్దిష్ట వర్గాల రాజకీయాల కొనసాగింపునే ప్రతిబింబిస్తాయి. 'కార్మిక వర్గ విప్లవ సైనిక కార్యక్రమం ' అనే వ్యాసంలో కామ్రేడ్ లెనిన్ ఈ విధంగా పేర్కొన్నారు : "సిద్ధాంతపరంగా ప్రతి యుద్ధం,మరొక అర్థంలో రాజకీయాలకు కొనసాగింపే అనే ఈ అంశాన్ని విస్మరించడం చాలా తప్పిదమవుతుంది." ప్రపంచ యుద్ధంగా ప్రకటించనప్పటికీ, ప్రపంచ యుద్ధ తరహా వాతావరణం ప్రపంచంలో కొనసాగుతోంది.

# జిల్లాలో 61 వేల 666 మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలురైతు భరోసా నిధులు జమ.

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జూన్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా... పంట పెట్టుబడి సాయం అందిస్తున్న దని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద..జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు జిల్లాలో 86234 మంది రైతులకి గాను 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని, మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం





కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 17. కోటగిరి మండలంలోని కొత్తపల్లి అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సెంటర్ నందు పిల్లలకు టీచర్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి టీచర్ సాయమ్మ మాట్లాడుతూ.... రెండున్నర సంవత్సరాల పిల్లలను పేర్లను సెంటర్ నందు నామోద్ చేసుకోవడం జరుగుతుందన్నారు. చంటి పిల్లలకు అందించే సేవలను పిల్లల తల్లులకు వివరించారు. చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వినీల అంగన్వాడీ టీచర్ సావిత్రి కిషోర బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా.. సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



మల్యాల, జూన్ 17(తెలంగాణ పత్రిక)రైతు భరోసా విడుదల వానాకాలం రైతు భరోసా నగదు విడుదల చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్నపు వడ్లకు 500 బోనస్, అలాగే పెట్టుబడి సాయం రైతు భరోసా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, కరీంనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆది మాజీ సర్పంచ్ వెల్మ లక్ష్మారెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్, ఎడిపల్లి మల్లయ్య,ఏఎంసీ డైరెక్టర్ కనకట్ల జలంధర్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి,కంచర్ల,లక్ష్మణాచారి, నాయకులు నక్క అనిల్ ముద్దం శ్రీనివాస్,బక్కశెట్టి శ్రీనివాస్, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్,మర్రి లక్ష్మణ్, కోరపు వెంకటేష్, కిషన్ రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, ముదాం మల్లేశం, ఆగంతపు వంశీ, గుర్రం వెంకన్న, చట్పల్లి నరేష్, మహిపాల్ రావు, రామగిరి మురళి, శంషుద్దీన్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు సఖి సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17:ఈరోజు శ్రీ సాయి చైతన్య కమీషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాదు సఖి సెంటర్ ని విజిట్ చేయడం జరిగింది. కమీషనర్ సఖి సఖి సెంటర్ ని విజిట్ చేసి షెల్టర్ లో ఉన్న భాధిత మహిళాలతో మాట్లాడారు మరియు గృహహింస, చీటింగ్ కేసు బాధితులతో మాట్లాడారు. మరియు 181 కాల్స్ డాష్బోర్డ్ మరియు మిషన్ శక్తి డాష్బోర్డ్ని కమీషనర్ చెక్ చేయడం జరిగింది మరియు ఫాలోఅప్ అండ్ కేసు నమోదు చేస్తుంది చెక్ చేయడం జరిగింది. సఖి సెంటర్ కేసెస్ ఫాలో అప్ విధానం అండ్ సఖి నిర్వహణ బాగుందని, భాధిత మహిళలకు అన్ని రకాల సేవలని సకాలంలో అందిస్తున్నారని సిబ్బంది ప్రశాంచించడం జరిగింది అలాగే సఖి సెంటర్, భరోసా మరియు ఐసీపీఎసఅన్ని ఒకే దగ్గర ఉంటే బాగుంటాయని చెప్పడం జరిగింది. కార్యక్రమం లో రసూల్ బీ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్,




శ్రీమతి సుదం లక్ష్మి , శ్రీ సిద్దయ్య స్నేహ సొసైటీ అండ్ సఖి సెక్రటరీ, శ్రీమతి భానుప్రియ సఖి సెంటర్ ,అడ్మినిస్ట్రేటర్ శ్రీ చైతన్య డీసీపీఓ మరియు సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

వేములవాడ, జూన్,17, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న జిల్లా పోలీసు యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు.ఈ మేరకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి. గితే స్వయంగా అక్కడకు చేరుకుని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులతో కలిసి రంగంలోకి దిగిన ఎస్పీ, విధుల్లో నిమగ్నమైన పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# కాలం ముంచుకొస్తున్న.. కల్వల ప్రాజెక్టుకు మరమ్మత్తులు ఎప్పుడు..??

**- కొండంత ఆశతో ఎదురుచూస్తున్న ఆధారిత అన్నదాతలు...**

వీణవంక ప్రతినిధి, జూన్ 17( తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కలువల గ్రామ శివారులో గల కల్వల ప్రాజెక్ట్ అన్నదాతల పాలిట కల్పతరువుగా పేరుగాంచింది. కానీ, గత మూడు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు పైనుండి వచ్చిన వరద ఉధృతి తట్టుకోలేక, మత్తడి పూర్తిగా ధ్వంసమై, లోయ లాగా మరి నీరు వృధాగా, వాగులో పడి, కల్వల, మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా ప్రవహించి, లోయర్ మానేరు నదిలో విలాసాగర్ వద్ద కలుస్తుంది. కలువల ప్రాజెక్టు ఆధారిత రైతులందరూ సమిష్టిగా, ప్రతి పసలుకు రెండు పర్యాయాలు, ఎకరానికి 1500 రూపాయల చొప్పున స్వచ్ఛందంగా వసూలు చేసుకుని, ఇసుక బస్తాలు, మట్టిని ప్రవాహానికి అడ్డుగా పోసి, అష్ట కష్టాలు పడుతూ పంటలు పండించడం జరుగుతుంది. ప్రాజెక్టుకు గండి పడినప్పుడు కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ డి ఈ, సంబంధిత అధికారులు పరిశీలించిన, ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం.అదికాక జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని తిరిగి ప్రయాణంలో వీణవంక టీ బైపు వద్ద ఆగిన బీసీ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూరు



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను కల్వల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని, వీణవంక రైతులు కోరి సంవత్సరం గడుస్తున్న ప్రయోజనం లేదని, రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పునాస కాలం ప్రారంభమై నెలకావస్తున్న, కాలం నెత్తి మీద ఉన్నప్పటికీ, కల్వల ప్రాజెక్టు మరమ్మత్తుల పనులు చేపట్టలేదని, మొదలు ఖరీఫ్ సీజన్లో పంటలు పండించుకోవడానికి వీలుగా, ప్రాజెక్టులో నీరు ఆగడానికి ముందస్తు ప్రణాళిక చేపట్టి, తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, లేదంటే వ్యవసాయ భూములు బీడు భూములుగా మారుతాయని,ఆధారిత రైతులు, ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవాలి

సారంగాపూర్/జూన్ 17(తెలంగాణ పత్రిక): సారంగాపూర్ మండలంలోని నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆంజనేయులు కోరారు. మండలంలోని కోనాపూర్ రైతు వేదికలో మంగళవారం ఆంజనేయులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిందని, గత యాసంగి నుండి ఇప్పటివరకు నూతనంగా పట్టాదారు పాసు



పుస్తకాలు పొందిన రైతులు, ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసాలో నమోదు కానీ రైతులు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పుగా నమోదు అయిన రైతులు ఈ నెల 20 వ తేదీ లోపు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ లతో పాటు ఫోన్ నెంబర్ జత పరచి రైతు వేదికలో విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవాలి

సారంగాపూర్/జూన్ 17(తెలంగాణ పత్రిక): సారంగాపూర్ మండలంలోని నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ కోరారు. మండలంలోని సారంగాపూర్ రైతు వేదికలో మంగళవారం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిందని, గత యాసంగి నుండి ఇప్పటివరకు నూతనంగా పట్టాదారు



పాసు పుస్తకాలు పొందిన రైతులు, ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసాలో నమోదు కానీ రైతులు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పుగా నమోదు అయిన రైతులు ఈ నెల 20వ తేదీ లోపు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ లతో పాటు ఫోన్ నెంబర్ జత పరచి రైతు వేదికలో విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన కాకతీయ విద్యార్థుల



నర్సంపేట జూన్ 17 (తెలంగాణ పత్రిక)ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్ ఫలితాల్లో కాకతీయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారని. డైరెక్టర్ గోగుల



సృజన రెడ్డి అన్నారు. ఎంపీసీ విభాగంలో చీకటి దివ్య ప్రసన్న ఎండీ. సమ్రీన్ 467, ఎండీ. షాజియ 466 బైపిసి విభాగంలో జన్ను శివాని 434 మార్కులు సాధించారు. వీరిని కళాశాల డైరెక్టర్ సృజన రెడ్డి , ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి, ఏ ఓ వీరా రెడ్డి ,అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్ లో తెచ్చుకున్న ఫలితాల కంటే .రాబోయే ఫైనల్ ఇయర్ లో కూడా ఇలాగే రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉండాలని ప్రిన్సిపల్ మాధవరెడ్డి అన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని చదువును కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని ప్రిన్సిపల్ మాధవరెడ్డి కొనియాడారు.

# రైతుల ఖాతాల్లో రూ. 43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- 76,974 మంది జిల్లా రైతులకు లబ్ది**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 17 జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు.ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. మంగళవారం వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినికి ఘన సన్మానం

నర్సంపేట జూన్ 17 తెలంగాణ పత్రిక మద్రిపల్లి – మహ్మదాపురం దుగ్గొండి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు 10వ తరగతి 2024 – 2025 వ సంవత్సర బ్యాచ్ విద్యార్థుల్లో స్కూల్ ఫస్ట్ చవ్వాని మిన్ను అనే విద్యార్థినికి 520 మార్కులు వచ్చినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయలు కాళిదాస్ సార్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,ప్రోత్సాహకంగా 2500/– రూబీలు అందించిన ద్యాగం శివాజీ,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మద్రిపల్లి–మహ్మదాపురం గ్రామాల పెద్దలు గోగుల ప్రకాష్ రెడ్డి,ముద్రబోయిన రమేష్,మేరుగు కట్టమల్లు,బండారి ప్రకాష్,బుసాని ఏకాంబరం,పాలడుగుల కుమారస్వామి,పెంచాల సతీష్,పొన్నాల మైపాల్,ఇటుకాల ప్రశాంత్,వంగ ప్రకాష్,జనగాం మహేష్,గొర్రె నవీన్,కుక్కమూడి చిరంజీవి,అంబీరు శివాజీ,తలారి కర్ణాకర్ ,కశివోజ్జుల



పవన్,రాధారపు సంతోష్,చవ్వాని చరణ్,కొత్తపెల్లి ప్రణదీప్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాస యాదిరెడ్డి నివాళులర్పించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 17 (తెలంగాణ పత్రిక)మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన యాస యాదిరెడ్డి ఇటీవల పరమపదించగా వారి దశ దిన కర్మలో పాల్గొని నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి మామిడి వెంకటరెడ్డి మామిడి అంజి రెడ్డి గూడూరు మల్లారెడ్డి కందడి శ్రీనివాస్ రెడ్డి ఎడమ మోహన్ రెడ్డి పూలపల్లి నర్సిరెడ్డి సామ శ్రీకాంత్ రెడ్డి అలివేలు పద్మ రేణుక వరలక్ష్మి ధనలక్ష్మి పుష్పలత సబిత



లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం ఒక హేయమైన చర్య

**- బి ఆర్ ఎస్ నేతలు ఆత్మవిమర్శన చేసుకోవాలి**

**- కొలనూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక ) బిఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చెప్పారు. కేటీఆర్ ను ఏసీబీ ప్రశ్నించడం చట్టపరమైన పనిగా గుర్తించాలని గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎన్ని కేసులు పెట్టారో ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. మంగళవారం ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రజాపాలనకు మద్దతు పలికారు. రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలోఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని వాటిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు



అభివర్ణించారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ స్థానిక నాయకులతో కలిసి పాలభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శివశంకర్ వెలుపుల కిష్టస్వామి కర్నా మోహన్ రెడ్డి, కర్రే లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి కర్నా భాస్కర్ అంబుల శంకర్, మకోటి లక్షమయ్య, గంటలక్ష్మయ్య దేవుడి రాజిరెడ్డి, గాజుల వెంకటేష్తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా స్థానిక సంస్థల స్టంట్ మాత్రమే



**- కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు**
**- రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా**
**- కెసిఆర్ హయంలో రైతు భరోసా ఎలా వచ్చేదో ఇప్పుడు ఎలా వస్తుందో రైతులు ఆలోచించాలి**
**- స్థానిక సంస్థల ఎన్నికలకు వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయండి**
**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట జూన్ 17 (తెలంగాణ పత్రిక)తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి .....స్థానికసంస్థల ఎన్నికలు తప్పనిసరి పరిస్థితుల్లో ఓట్ల కోసం రైతు భరోసా పేరిట నాటకానికి తెరతీశారు ,రేవంత్ రెడ్డి బజారు రౌడీ కన్నా హీనంగా మాట్లాడుతున్నారు. రైతు భరోసా స్థానిక సంస్థల స్టంట్ మాత్రమకేసీఆర్ హయాంలో రైతు భరోసా ఎలా వచ్చేదో.. ఇప్పుడు ఎలా వస్తోందో.. రైతులు ఆలోచించుకోవాలి, గ్రామాలు వల్లకాడు అయ్యాయి.. కాంగ్రెస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏ మొహం పెట్టుకొని వెళ్తారు,అన్ని రకాలుగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఎలా అడుగుతుంది.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలి.ఎకరాకు రూ. 25 వేల బకాయిలు ఇచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రానివ్వవద్దుకేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చేవారు.రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇస్తున్నారు.రైతులకు ఒక్కో ఎకరాకు రేవంత్ రెడ్డి రూ.25 వేలు బాకీ ఉన్నారు.సర్పంచుల పాత బిల్లులకు తమకు సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి విడ్డూరంగా మాట్లాడారు,కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టి తీసుకొచ్చిన తెలంగాణతో, ఆయన కట్టిన సచివాలయంతో రేవంత్ రెడ్డికి ఏం సంబంధం?రేవంత్ రెడ్డి తెలంగాణ పాలకుడు కాదు, కాజాలరుధాన్యం కొనుగోళ్ల విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పేది శుద్ధ తప్పుపంటల కొనుగోళ్ల విషయంలో రైతులు ఈసారి పడిన ఇబ్బందులు ఎప్పుడూ లేదు.పంటల కొనుగోళ్ల పేరిట కాంగ్రెస్ కార్యకర్తలు రైతుల నుంచి దోపిడీకి పాల్పడ్డారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ పేరిట రూ. 1,500 కోట్ల దోపిడీకి కాంగ్రెస్ పాల్పడింది.అణువణువునా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోంది.ఈ పంట కాలంలో రైతులకు ఒక్క క్వింటాలుకు కూడా బోనస్ ఇవ్వకుండా బోగస్ చేశారు.ధాన్యం టెండర్ల కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కడుపు నిండా తినడంతో పాటు దిల్లీకి కూడా పంపారు.హైకోర్టులో నేను పిల్ దాఖలు చేస్తే. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా తప్పించుకుంటోంది.తప్పు చేయకపోతే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా 16 వాయిదాలు ఎందుకు తీసుకొంది?రైతుల ఉసురు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కు తగలక తప్పదు

# మంత్రి సీతక్కను కలిసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ

కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి టీపీసీసీ జనరల్? సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వరుసగా పార్టీ సీనియర్? నేతలను కలుస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నీ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు మంగళవారం జిల్లా ఇన్?ఛార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సీతక్క సూచించినట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్? గడ్డం



ఇందుప్రియ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసనిరుద్యోగులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి...

సంగారెడ్డి జూన్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి గారిని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేయబడ్డ నిరుద్యోగులకు ఫీజింగ్ ఎత్తివేసి రుణాలను అందించాలని మరి అదే విధంగా ఈ ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువకులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని వారు తెలిపారు. నిరుద్యోగులకు రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు త్వరగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. అనేక మంది యువకులు ఉద్యోగాలు లేక ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ నిరుద్యోగ యువతకు అసలు ఏం చేస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం అని పెట్టి యువకులను మభ్య పెట్టడమే తప్ప లోన్లు శాంక్షన్ చేయడం లేదని ఆయన డిమాండ్ చేశారు. పథకాలు



పెట్టడమే తప్ప ఆచరణ పెట్టడం ముఖ్యమని యువకులకు రాష్ట్ర ప్రభుత్వం పరిగతిన మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోతురాజు పవన్, జిల్లా కార్యదర్శిలు కే రవీందర్, వి నర్సింలు, బాబయ్య, పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఈసెట్ కౌన్సెలింగ్...

**- మొదటిరోజు 177 మంది హాజరు**

నంగునూరు, జూన్ 17 (తెలంగాణ పత్రిక):రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈసెట్ - 2025 ప్రవేశాల కౌన్సెలింగ్ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ప్రారంభం అయ్యింది. పాలిటెక్నిక్ డిప్లొమా బీ ఎస్సీ(గణితం) చదివిన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి ఈసెట్ - 2025 ను గత నెల 12వ తేదిన నిర్వహించారు. ఈసెట్ - 2025 లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థిని విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. 19వ తేదీ వరకు ఈ కౌన్సిలింగ్ స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహించనున్నట్లు ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలియజేశారు. స్లాట్ విధానం లో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో ప్రతిరోజూ 16 స్లాట్స్ ఉంటాయని చెప్పారు. ప్రతి స్లాట్లో 15 మంది విద్యార్థులకు చెందిన వివిధ రకాల పత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. తదనంతరం వెబ్ ఆప్షన్స్ కు




సంబంధించిన సూచనలు కూడా ఇస్తారని కళాశాల తెలియజేశారు. పాలిటెక్నిక్ డిప్లొమా, బీ ఎస్సీ మ్యాథ్స్ పూర్తిచేసి ఈసెట్ - 2025 పరీక్షలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం 177 మంది అభ్యర్థులు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు.

# నూతన ఏసిపిని సన్మానించిన బిజెపి నాయకులు

గజ్వేల్ టౌన్, జూన్ 17,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన నర్సింలు ను మంగళవారం ఏసిపి కార్యాలయంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు మైస విజయ్, బిజెపి నాయకులు రాజేశ్వర్ చారి, మైస స్వామి తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి పోలీస్? శాఖ పనితీరుకు నూతన లోగో నిదర్శనం

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి , జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ కొత్త లోగో తమ పనీతిరుని ప్రతిబింబిస్తుందని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. జిల్లా పోలీసు శాఖలో మార్పు కోసం ప్రయత్నిస్తున్న ఎస్పీ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం జిల్లా పోలీసు శాఖకు సంబంధించిన కొత్త లోగోను ఆవిష్కరించారు. కొత్త లోగోపై అనే క్యాప్షన్?ను జోడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో భయానికి తావులేదని, అజాగ్రత్తకు అవకాశమే లేదన్నారు.దులో ప్రతిబింబించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్మెంట్?ను స్పష్టంగా వ్యక్తపరుస్తోందని తెలిపారు. ఈ లోగో కేవలం పోలీసుల గుర్తింపు మాత్రమే కాదని, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజలపై బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుందన్నారు.




కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్య రెడ్డి ఎల్లారెడ్డి, బాన్సువాడ డీఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, ఎస్?బీ ఇన్?స్పెక్టర్? తిరుపతయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవాలి

చెన్నూర్/జూన్ 17(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిందని, గత యాసంగి నుండి



ఇప్పటివరకు నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు, ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసాలో నమోదు కానీ రైతులు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పుగా నమోదు అయిన రైతులు ఈ నెల 20 వ తేదీ లోపు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ లతో పాటు ఫోన్ నెంబర్ జత పరచి రైతు వేదికలో విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్, మైనార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.

కోదాడ : జూన్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిది) కోదాడ పట్టణంలోని నయా నగర్ లో కోదాడ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు యేసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు జీవించు సంవత్సరములు అధికమవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉన్నత పదవులు అలంకరించి కోదాడ పట్టణానికి ఇంకా అభివృద్ధి పదంలో నడిపించి ప్రజలను మనలను పొందుకొని వర్ధిల్లాలని అన్నారు. వారి కొరకు పాస్టర్లు నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ నాయకులు కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్, గంధం పాండు, క్రైస్తవ నాయకులు రాజేష్ ప్రభుదాస్ తదితరులు



పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్న బీజేపీ.



**- గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**
**- బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు,పార్టీ నాయకులు బీజేపీలో చేరిక.**

నర్సంపేట జూన్ 17 తెలంగాణ పత్రిక రాబోయే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. నల్లబెల్లి బిజెపి మండల అధ్యక్షులు తడక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో ఆసరవెల్లి గ్రామానికి



చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు కోరిక బద్రు, మహమ్మద్ ఆలీ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నునావత్ సిక్య నాయక్,పొన్నాల లింగారెడ్డి, ఈర్ల రాజు, పొన్నాల కిషన్, మునిసాల శివ,గుగులోతు నరసింహా,గుగులోతు బాలు, వ గా లో తు మోతిలాల్,పరికి సాగర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను,గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ %ంఽ%బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి ఏ విధంగా మోసం చేశాయో ప్రజలకు తెలియజేస్తూ స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు.

# డిచ్ పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి..

**- ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలి..పిడిఎస్ యు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 17:డిచ్ పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలనీ అదే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మించాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎం కార్యాలయంలో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిచ్ పల్లి లో తెలంగాణ యూనివర్సిటీ మరియు ఏడవ బెటాలియన్ ఉన్నాయని, అన్ని జిల్లాల నుండి వందల మంది విద్యార్థులు యూనివర్సిటీ లో చదువుకుంటున్నారని, ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ప్రయాణించాలంటే నిజామాబాద్ వెళ్ళవలసి వస్తుందని , డిచ్ పల్లి ప్రాంతంలో ఉండే విద్యార్థులు ఉద్యోగస్తులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిధంగా రైల్వే స్టేషన్ పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కాలేజ్




ఉండటం వలన విద్యారులు రోడ్ మీదకి రావాలనే ట్రైన్ పట్టాల మీద నుండి రావాల్సి వస్తుందని గతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని కావున ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలనీ అన్నారు.నిజామాబాద్ నుండి సికింద్రాబాద్ వరకు డబుల్ ట్రాక్ లైన్ వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు సాయి కిరణ్, వంశీ, రాజేంద్ర ప్రసాద్, జై తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అవగాహన

కామారెడ్డి ,జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ఆవరణలో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యాధికారి డాక్టర్ దేవయ్య యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, నిద్రకు ఉపయుక్తమైన చిట్కాలు, కోపం తగ్గించే ప్రాణాయామాలు మరియు పని ఒత్తిడిని తగ్గించే యోగాసనాలపై విశదంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ ఆకుల శ్రీకాంత్ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ హెచ్ ఈ ఓ చలపతి, ఎన్.హెచ్.ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి పద్మజ, యోగ శిక్షకులు లింగమూర్తి,సూపరింటెండెంట్ మరియు కార్యాలయ సిబ్బంది




పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలనీ, ఇది శారీరక-మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందనీ పేర్కొన్నారు

# బీసీల రిజర్వేషన్ తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

**- మేమెంతో ..మా వాటా అంతా..! బీసీలంతా మహాదీక్షకు తరలిరావాలి..!!**

**- వలస సుభాష్ చంద్రబోస్ నేత, -జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి**



హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 17 (తెలంగాణ పత్రిక)బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత అన్నారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు మేమెంతో మా వాటా అంతా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42% అసెంబ్లీ లో తీర్మానం చేయడం శుభపరిణామం అని ఆచరణలో మాత్రం రిజర్వేషన్ నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి 9 షెడ్యూల్లో చేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు ఒత్తిడి పెంచేందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర మహా దీక్ష చేపడుతున్నట్టు అధిక సంఖ్యలో బీసీ కుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు లేదంటే బీసీలమంతా ఏకమై గ్రామ గ్రామాన ఉద్యమం చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఎం ఎల్ ఏ పద్మావతి జన్మదిన వేడుకలు.

కోదాడ : జూన్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఎం ఎల్ ఏ పద్మావతి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంభంపాటి శ్రీను, కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, మైనం రామయ్య, నాయకులు నెమ్మది సురేష్, పాలడుగు సంజీవ్, గంధం జాని, గజ్జి



మస్తాన్, దేగల విజయ్ తదితరులు పాల్గొన్నారు .

# నార్సింగి లో ఆర్ వి ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**- నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం - యెన్నం రాజేందర్ రెడ్డి,సంపత్ రెడ్డి**

నార్సింగి జూన్ 17 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, బక్కన్న గారి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ వి ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో మంగళవారం రోజున రెడ్డి సంఘంలో ఉచిత వైద్య శిబిరంన్ని ఏర్పాటు చేశారు.కాళ్ల నొప్పులు,బ్లడ్ ప్రెషర్ లాంటి వివిధ రకాల టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు అభినయ మాట్లాడుతూ లక్ష్మక్కపల్లి ఆర్వీఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో పేదలకు వైద్యం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా అల్ట్రాసౌండ్, స్కానింగ్,ఎక్స్రేలు,కంటి లాంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాజేందర్ రెడ్డి,సంపత్ రెడ్డి లు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆర్వీఎం హాస్పిటల్ వారి సాకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని



అందులో భాగంగా ఈరోజు నార్సింగి లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్,జహీర్,వైద్యులు శివాణి,సాయి రాజు,మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గణేష్ రెడ్డి,పవన్,నర్సులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో చర్చలు జరపాలి సిపిఐ (ఎం)..

సంగారెడ్డి జూన్ 17 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.,,.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య తెలిపారు. ఆయన సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మావోయిస్టుల పేరుతో ఆదివారం కూడా చంపుతున్నారని ఆరోపించారు. కాలేశ్వరం ఈ కాల్ రేసింగ్ పేరుతో ప్రజా సమస్యలు చర్చకు లేకుండా అధికార ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. మేమే పోలీసులను మాదే ప్రభుత్వము అని చర్చలు లేకుండా మావోయిస్టులను చంపడం నీరచరిత్ర కలిగినటువంటి ప్రభుత్వమవుతుందని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లి పాలన చేస్తున్నామని ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అడ్డంకులు తొలగిస్తే ఏ సమస్యలు ఉండయని ఆయన తెలిపారు.. దాడులకు ప్రతి




దాడులు చేయడం నేరం కనుక మావోయిస్టులతో చర్చలు జరిపి వారితో సమరయంగా మాట్లాడి డిమాండ్లు ఏంటో తెలుసుకొని పరిష్కార మార్గం చూపాలని వీరయ్య తెలపడం జరిగినది.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ**

వనపర్తి జిల్లా జూన్ 17 తెలంగాణ పత్రిక: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫార్మ్‌ల పేరుతో వేలు రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై విద్యాధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ




సమావేశంలో వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, ఎస్ఎఫ్డీ కన్వీనర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

**- అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి ...**

**- ప్రైవేట్ స్కూల్లు వద్దు అంగన్వాడ కేంద్రాలే ముద్దు**

కొడిమ్యాల జూన్ 17.తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం పూడూరు సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుధారాణి , అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం సుధారాణి మాట్లాడుతూ చిన్న పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు



పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు తదనంతరం భోజన మెనూ లో భాగంగా ఎగ్ బిర్యానీ పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సురేఖ వసంత స్నేహితులత పుష్పలత పద్మ.గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన మట్టా దయానంద్

వేంసూరు, జూన్ 17 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండల పరిధి కల్లూరుగూడెం గ్రామంలో ఇటీవల శంకుస్థాపన జరిగిన ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**- అమ్మ మాట %-% అంగన్వాడి బాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని చిన్నారులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ.**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్17జూన్ ( తెలంగాణ పత్రిక) పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో “అమ్మ మాట %-% అంగన్వాడి బాట” కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి , మరుగుదొడ్లు




వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నారు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని,అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల మరియు దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేని నా, ఐసిడిఎస్ పిడి ,సిడిపిఓ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# “తల్లిదండ్రులను పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు “

ఆమనగల్లు జూన్ 17 తెలంగాణ పత్రి పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లు,స్టేషనరీ వస్తువులు అధిక ధరలకు అమ్ముతూ దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కడ్తాల్ మండల విద్యాధికారికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు ,నోట్స్ పుస్తకాలు ,స్టేషనరీ వస్తువులు,యూనిఫామ్స్ అధిక ధరలకు అమ్ముతున్నారని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అడ్మిషన్ ఫీజులతో దోచుకుంటున్నారను తెలిపారు. 30%-50% ఫీజును మొదలు కడితేనే పాఠశాలలకు అనుమతిస్తున్నారు. ,అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధన చేయిస్తున్నారనీ తెలిపారు. ,తమ పిల్లలను మంచిగా చదివించాలనే ఉద్దేశంతో ఉన్నా తల్లిదండ్రుల ఆసక్తిని ప్రైవేట్ పాఠశాలలు సొమ్ము చేసుకుంటున్నాయని



మండిపడ్డారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ నగర కార్యదర్శి పవన్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.